WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, అక్టోబర్ 9, 2024 | సంపుటి - 21 | సంచిక 22 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఇంద్రవెల్లి మృతవీరులు

## మృత్యుంజయులు..!

- ప్రతీకారం తప్పదు అంటూ మావోయిస్టు హెచ్చరిక
- తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తత
- జగన్ పేరట లేక విడుదల

గతవారం చత్తీస్గడ్ రాష్ట్రంలో అబూజ్మాడ్ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్కౌంటర్ తో మావోయిస్టు పార్టీ అత లాకుతలమైపోయింది. భారీ ఎన్కౌంటర్ వల్ల తీవ్ర నష్టం ఏర్పడినట్లు పార్టీ రగిలిపోతుంది. మరణించిన మావోయిస్టులు అందరూ ఇంద్రావతి నది ఏరియా కమిటీ వాళ్లేనని పోలీసులు ప్రకటించారు. ఇంద్రవెల్లి మృతవీరుల మృత్యుంజయులు అంటూ శత్రు సైన్యానికి ప్రతీకారం తప్పదంటూ మావోయిస్టు పార్టీ హెచ్చరికలు జారీ చేసింది.

— మణుగూరు, నినాదం:

6లో..

దండగమారి

## ప్రభుత్వంలో పస్తులే



కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలేవీ..?

అంటూ.. కెటిఆర్ విమర్శలు

వివరాలు 2లో..



## ఓవర్ లోడ్

### అధికారుల సైలెంటు మోడ్

- రామగుండంలో నో రవాణా రూల్స్
- హైవే ను ఆక్రమిస్తున్న ఉనుక లారీలు
- తృటిలో తప్పుతున్న ప్రమాదాలు

**బూడిద లారీలదీ అదేతంతు..**

**అదేవిధంగా నేషనల్ హైవేకు తరలించే స్థానిక ఎన్టీపీసికి చెందిన వందలాది బూడిద లారీలు సైతం నిత్యం ఓవర్ లోడ్ తో వెళుతుంటాయి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ రవాణాను సైతం ఎవరూ పట్టించుకోవటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్ప టికైనా ఓవర్ లోడ్ ఉనుక,బూడిద లారీలను నిలువరించాలని రవాణా,పోలీసు ఉన్నతాధికా రులకు స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు.**

**గోదావరిఖని టౌన్, అక్టోబరు 8(నినాదం):**

పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతంలో ఉనుక లారీలు ప్రమాద ఘంటికలుగా మారాయి. రాజీవ్ రహదా రిపై అత్యంత ఓవర్ లోడ్ తో ప్రయానిస్తూ సాటి ప్రయాణీకులను తీవ్ర భయభ్రాంతు లకు గురిచేస్తున్నాయి.
బాడీకి ఇరువైపులా ఉనుక జారవిడిచి పట్ట పగలే వెలుతున్నా పట్టించుకునేవారే లేకుం డాపోయారు. సదరు లారీల యజమా నులు ప్రతీ నెలా సమర్పించే మామూళ్లే ఈ నిర్లక్ష్యానికి కారణమని పలువురు ఆరోపి స్తున్నారు.సదరు లారీలను క్రాస్ చేసి వెళ్లేందుకు కనీసం దారికూడా ఉండటంలే దని,రిస్కుచేసి వెళ్లిన అనేక సందర్భాల్లో ప్రమాదం తృటిలో తప్పిందని పలువురు వాహనదారులు తెలిపారు. అధికారులు అమ్యామ్యాలకు ఆశపడి ప్రణాలు తీసే ఇలాంటివాటిని ప్రోత్సహించటం సరికా దని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాణాలు పోతున్నా

## పట్టించుకోరా..?



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ఈ ఫోటోలో కన్పిస్తున్న యువకుడి పేరు కొమ్మెర రమేష్... ఇతడిది జయశం కర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రం. ఈ ఏడాది ఎప్రిల్ 11న మహాముత్తారం నుంచి జిల్లా కేంద్రమైన భూపాలపల్లికి టూ వీలర్పై వెళ్తుండగా కమ లాపూర్ మధ్య అటవీ ప్రాంతంలో బైక్ అదు పుతప్పి పక్కనే ఉన్న ఫైబర్ గోతిలో పడింది. ఈ ప్రమాదంలో రమేష్కు బలమైన గాయాలు కావడంతో కోమాలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు అతన్ని హైదరాబాద్, హన్మకొండలాంటి పట్టణాల్లోని ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. సుమారు రూ.25లక్షల వరకు ఖర్చు చేయగా రమేష్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాంపూర్ -కమలాపూర్ గ్రామాల మధ్య టి ఫైబర్ పైప్ లైన్ గుంతల్లో అదుపుతప్పి పడిన ఆటో (ఫైల్)

కోమాలోంచి బయటపడ్డాడు. కానీ ప్రమాదంలో తగిలిన గాయాల వల్ల కాళ్లు, చేతుల్లో కదలిక పోయింది. ఇంటి వద్దనే జీవచ్ఛవంలా ఉంటున్నాడు. రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడే కానీ అనేక మంది ఫైబర్ ▸▸తరువాయి2లో..

- అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బలి
- అసంపూర్తిగా టీ ఫైబర్ పనులు
- ప్రాణాంతకంగా మారిన గోతులు
- కిలో మీటరుకో గోతితో వాహన దారుల ఇబ్బందులు
- ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారులు

త్వరలో విద్యుత్ శాఖలో

# ఖాళీల భర్తీ



## యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం

- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

**విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు.**

**ఖమ్మం, అక్టోబర్ 8(నినాదం):**

విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికా రులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

02

భౌతిక శాస్త్రంలో

## ఇద్దరికి నోబెల్

జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు పురస్కారం



వివరాలు 2లో..

## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం



వివరాలు 2లో..

- సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం
- స్క్రాప్ పాలసీ అధ్యనంతో ఇక్కడా అమలు
- ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

కేంద్రమంత్రులతో చంద్రబాబు

## భేటీ

విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, అమరావతి ఔటర్‌పై చర్చలు

**న్యూఢిల్లీ :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన రెండో రోజు బిజీగా కొన సాగింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

02

తెలంగాణలో బలపడడమే

## లక్ష్యం

రేవంత్‌పై విమర్శలకు బిజెపి పదును

అటవీ జంతువుల వేట

## ఆట విడుపేనా..?

- అటవీ అలుగు జంతువు వేటగాళ్ల మాయ మర్మం ఏంటో..!
- మూగ రోదనలతో మిన్నకున్న వన్యప్రాణులు..
- వార్త కథనాలు రాస్తే జర్నలిస్టులపై చెలరేగిపోతున్న వేటగాళ్లు..!
- ఫోర్త్ ఎస్టేట్ నే టచ్ చేస్తున్న స్మగ్లర్లు.. "
- వేటగాళ్లపై వేటుపడని వైఖరిపై జంతు ప్రేమికుల మీమాంస..

**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి అక్టోబర్ 8(నినాదం):**

ప్రపంచ భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో అటవీ అరణ్యాలపై అటవీ జంతువుల వేటగాళ్ల వేట కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు ఎన్నో మారినా కానీ వేటగాళ్ల నివృత్తి మాత్రం వారి జీవన విధానంలో ఒక భాగముల కొనసాగిస్తూ తతంగం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండలంలో వేటగాళ్ల హడావుడి కొనసాగుతూనే ఉంది. ఈనేప ధ్యంలో ఎంతోమంది వన్యప్రాణుల ఉచ్చులకు బలై పోయిన సంఘటనలు కాటారం సబ్ డివిజన్ తో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసు

2లో..




కున్నాయి. ఇటీవలే పోలీస్ బందోబస్తులో భాగంగా గ్రేహౌండ్స్ దళానికి చెందిన ఓ గిరిజన కానిస్టేబుల్ వేటగాళ్ల ఉచ్చుకు బలైపోయిన సంగతి విధితమే.







ఆడె ప్రవీణ్
గ్రేహౌండ్ కానిస్టేబుల్

## అటవీ జంతువుల వేట
# ఆట విడుపేనా..?

అయినా కూడా వీరి నేర ప్రవృత్తిని మార్చు కోలేక ఓ వ్యాపారానికి చెందిన ఓ వ్యక్తితో పాటు రాజకీయానికి సంబంధించిన మరో వ్యక్తి మరియు ఇతరులు అందరు మమేకమై అతి తక్కువ కాలంలో కోటీశ్వరులను కావాలనే ఆపేక్షణతో అటవీ జంతువు అయినా అటవీ అలుగు ను బలి తీసుకొని అర్ధాంతరంగా దొరికిపోయిన సంఘటన జిల్లాలో చోటు చేసుకోవడం జరిగింది. అయినా కూడా వారిలో మార్పు రాక వార్త కథనాలు రాసిన జర్న లిజమైన ఫోర్త్ స్టేట్ పై సదరు వ్యాపారి అయినా అందులో నిందితుడు విచక్షణ రహితంగా సోషల్ మీడియా వేదికంగా(విలేకరికి పర్సనల్ ) పోస్ట్ చేయడం గమనార్హం. అటవీ అధికారులు ఇట్టి విషయమై సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిని ఉపేక్షించకుండా అటవీ జంతు ప్రాణాలను తీస్తున్న సదరు వేటగాళ్లపై కొరడా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ, కాటారం సబ్ డివిజన్ డిఎస్పి తో పాటు ఇతర పోలీసు అధికారులు కూడా అన్ని మండలాలలో అటవీ జంతువుల వేటగాళ్లపై అనేక కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో మహాముత్తారం లో జరిగిన ఇలాంటి సంఘటన మరోమారు పునరావృత్తం కాకుండా సంబంధిత అటవీ, పోలీస్ అధికారులు కూడా చర్యలు తీసుకొని వారిని చట్టపరంగా శిక్షలు పడేలా చూడాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## భౌతిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్

స్టాక్‌హోం :
భౌతికశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు ఈ ఏడాది ఇద్దరికి నోబెల్ బహుమతి లభించింది. జాన్ జె.హోప్‌ఫీల్డ్, జెఫ్రీ ఈ.హింటన్‌లకు ఈ పురస్కారం అందుకోనున్నారు. ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో మెషిన్ లెర్నింగ్ ఆవిష్కరణలకు గానూ ఈ అత్యున్నత పురస్కారం వరించింది. స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ పురస్కారాలను ప్రకటించింది. గతేడాది (2023) భౌతికశాస్త్రంలో ఈ పురస్కారం ముగ్గురిని వరించింది. పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల కదలికలను శోధించిన ఫ్రాన్స్ శాస్త్రవేత్త పియర్ అగోస్తి, హంగేరియన్ సంతతి వ్యక్తి ఫెరెంక్ క్రౌజ్, ఫ్రాన్స్ స్వీడన్ శాస్త్రవేత్త యాన్ ఎల్ హ్యులియర్‌లు ఆ పురస్కారం అందుకున్నారు. మొత్తంగా 1901 నుంచి ఇప్పటివరకు 117సార్లు భౌతికశాస్త్రంలో నోబెల్ ప్రకటించారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నేడు భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిరచారు. బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి , అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

## దండగమారి ప్రభుత్వంలో పస్తులే

**కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలేవీ..?**
**అంటూ..కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్ :
ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిరదని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.



## ఢిల్లీలో కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ

కేంద్ర మంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, హర్‌దీప్‌సింగ్ పూరీలతో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు. రెండు రోజుల దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు.. తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. దిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీలు భరత్, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## మూసీ సుందరీకరణపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

అబద్దాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి
చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

హైదరాబాద్ : మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాటగా ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలుచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్షా 50 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవడు చెప్పాడు అంటుండు. ఎవడు చెప్పాలో వాడే చెప్పిండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్ మొదలైనప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం. లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడంట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు.

## రోడ్డు భద్రతపై
# యునిసెఫ్ సహకారం



హైదరాబాద్:

రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడిరచారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడిరచారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్‌ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళ వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## త్వరలో విద్యుత్ శాఖలో
# ఖాళీల భర్తీ



**మొదటిపేజీ తరువాయి**

విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడిరచారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండిరగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండిరగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండిరగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడిరచారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు**
పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. . బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు.

# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

**మొదటిపేజీ తరువాయి**

పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా అధికారులు, కాంట్రాక్టర్‌లు మాత్రం స్పందించక పోవడం కొసమెరుపు.

## తవ్వారు... వదిలేశారు

తెలంగాణలో ప్రతి గ్రామానికి ఇంటర్ నెట్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం టీ ఫైబర్ పనులకు శ్రీకారం చుట్టింది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఆయా ప్రాంతాల్లో టీ ఫైబర్ పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో భూపాలపల్లి జిల్లాలో సైతం పనులు చేపట్టారు. అయితే అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఎంతో మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. టీ ఫైబర్ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన గోతులను పూడ్చేయకుండా వదిలేశారు. సుమారు కిలో మీటరుకో గుంతను తవ్వి వదిలేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి గోతుల్లో పడి మృత్యువాత పడుతూనే ఉన్నారు. గత ఆరు నెలల కాలంలో జిల్లా కేంద్రం నుంచి పలు మండలాలకు వెళ్లే రహదారుల్లో తీసిన గోతుల వల్ల ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫైబర్ పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన గోతుల్లో పడి ప్రాణాలు పోతున్నాయని తెలిసినా సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరించడం గమనార్హం.

## జిల్లా వ్యాప్తంగా అసంపూర్తి పనులే..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మెయిన్ రోడ్లకిరువైపులా టీ ఫైబర్ వర్క్ కోసం కాంట్రాక్టర్లు గుంతలు తవ్వి వదిలేశారు. పెద్ద పెద్ద గుంతలు రోడ్డుకు ఆనుకొని తవ్వించడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. టూ వీలర్లు, ఆటోలు, జీపులు తదితర వాహనాలు అదుపు తప్పి గుంతల్లో పడితే ప్రాణాలు హరీమంటున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్లపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఏడాదిగా గుంతలు తవ్వి వదిలేయడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. అనేక మంది టీ ఫైబర్ ఫైప్‌లైన్ కోసం తవ్విన గోతుల్లో పడి గాయాలపాలు కావడమో లేక ప్రాణాలు కోల్పోవడమో జరుగుతూనే ఉంది. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఫైబర్ పైప్‌లైన్ కోసం తవ్విన గోతులను పూడ్చి వేసి పనులను పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమలాపూర్ వద్ద ఈనెల 2న టి ఫైబర్ గుంతను తప్పించబోయి చెట్టుకు ఢీకొని మృతి చెందిన సుమన్ రెడ్డి

## ఆరు నెలల్లో ఆరు ప్రమాదాలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చేపట్టిన టీ ఫైబర్ ఫైప్ లైన్ పనుల కోసం తీసిన గోతుల వల్ల ఆరు నెలల వ్యవధిలో ఆరు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. జిల్లా కేంద్రం నుంచి మేడారంతో పాటు పలు మండలాలకు వెళ్లే రోడ్డు మార్గంలో ఈ గుంతలు ప్రమాదకరంగా మారాయి. నిత్యం ప్రధాన రహదారుల్లో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆరు నెలల కాలంలో ఆరు ప్రమాదాలు జరిగినా సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్ మాత్రం పట్టించుకోవడం లేదు. కనీసం గోతులు పూడ్చి వేయాలనే ఆలోచన చేయకపోవడం పట్ల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జరిగిన ప్రమాదాలు..

- ఈ నెల 7న సోమవారం రాత్రి మహాముత్తారం మండలం యామన్‌పల్లి వద్ద కాటారంకు చెందిన సింగనవేని సుందర్ (23) అనే యువకుడు బైక్ అదుపు తప్పి టీ ఫైబర్ గుంతలో పడి మృతి చెందాడు.
- ఈ నెల 2న మహాముత్తారం మండలం చింతలపల్లికి చెందిన ఐరెడ్డి సుమన్‌రెడ్డి అనే వ్యక్తి భూపాలపల్లి వెళ్లి వస్తుండగా కమలాపూర్ క్రాస్ వద్ద టీ ఫైబర్ గుంతను తప్పిచబోయి చెట్టును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.
- భూపాలపల్లి మండలం నాగారానికి చెందిన ఆలూరి దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి రాజీవ్‌నగర్‌రాంపూర్ మధ్య టూ వీలర్‌తో గుంతలో పడి కోమాలోకి వెళ్లగా హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స తీసుకొని ఇప్పుడిప్పుడే కోలుకున్నాడు. ఆయన ఆస్పత్రి ఖర్చులు సుమారు రూ.5 లక్షల వరకు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు.
- రాంపూర్– కమలాపూర్ మధ్య అటవీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న ఆటో గుంతలో పడి బోల్తా పడడంతో ఆరుగురు ప్రయాణికులు గాయాల పాలయ్యారు. చికిత్స కోసం ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసి అప్పులపాలయ్యారు.
- మహాముత్తారంకు చెందిన కొమ్మెర రమేశ్ అనే వ్యక్తి కోమాలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు అతన్ని హన్మకొండ, హైదరాబాద్ పలు హస్పిటల్‌లలో ట్రీట్‌మెంట్ చేయించారు. సుమారు రూ. 25 లక్షల వరకు ఖర్చు చేశారు. అయినా కాళ్లు, చేతులు కదలడం లేదు. జీవచ్ఛవంలా ఉన్నాడు.
- మహాముత్తారానికి చెందిన బాదావత్ రాజు నాయక్ ఫైబర్ గుంతలో పడి గాయాలపాలయ్యాడు. కాలు, చేతులు విరగడంతో క్షతగాత్రున్ని హన్మకొండ ప్రయివేటు హస్పిటల్‌లో చికిత్స చేయించారు. సుమారు రూ. లక్ష వరకు ఖర్చు చేశారు.

# ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన కాశ్మీర్

### 370 రద్దుతో వెల్లివిరుస్తున్న స్వేచ్ఛ
### ఉగ్రవాదం నుంచి బయటపడ్డ రాష్ట్రం

శ్రీనగర్ :
కశ్మీరీ ఓటర్లు నేషనల్ కాన్ఫరెన్స్`కాంగ్రెస్ కూటమికే పట్టం కట్టారు. ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలతో సతమతమవుతున్న జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం వెల్లివిరుస్తోంది. 370 ఆర్టకల్ రద్దు తరవాత చేపట్టిన చర్యలు అక్కడ సాధారణ స్థితికి తీసుకుని వచ్చాయి. ఒకప్పుడు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చిన ప్రజలే.. తాజా ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల ముందు బారులు తీరడం, ప్రభుత్వాన్ని ఎన్నుకున్న తీరు మార్పునకు సంకేతంగా కనిపిస్తోంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నాలు చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ పలు కీలక నిర్ణయాలతో ముందుకెళ్లారు. మరోవైపు ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యం అనేక ఆపరేషన్లను చేపట్టింది. అంతేకాకుండా అక్కడ ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పే జమాతే ఇస్లాం వంటి వేర్పాటువాద సంస్థలు కూడా తమ గళాన్ని మార్చినట్లు కనిపిస్తోంది. తమకు తుపాకులు, రాళ్లలో విశ్వాసం లేదని భావించిన స్థానికులు ప్రజాస్వామ్యం వైపే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అయితే, సాధ్యమైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని, సెప్టెంబరు 30 కల్లా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఎన్నికలను ఈసీ ప్రశాంతంగా నిర్వహించింది. ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చుట్టే రాజకీయం కొనసాగింది. అక్కడి ప్రధాన రాజకీయ పక్షాలన్నీ ఈ ఎన్నికలను రెఫరెండంగా భావించాయి. తాము అధికారంలోకి వస్తే 370ని పునరుద్ధరణకు అసెంబ్లీలో తీర్మానం చేస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రకటిస్తూ వచ్చింది. అయితే మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ మాత్రం ఈ విషయంలో ఎన్సీ వాదనకు దూరంగా ఉంది. ఇక రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన పీడీపీ గళం ఈసారి పూర్తిగా మూగబోయింది. ఇటీవల చేపట్టిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణతో జమ్మూ ప్రాంతంలోని శాసనసభ స్థానాల సంఖ్య 37 నుంచి 43కి పెరిగింది. కశ్మీర్ ప్రాంత నియోజకవర్గాల సంఖ్య ఒకటి మాత్రమే పెరిగి 47కు చేరింది. తాజా ఎన్నికల్లో జమ్మూలో చతికిలపడిన కాంగ్రెస్.. కశ్మీర్‌లో మెరుగైన ఫలితాలు సాధించింది. జమ్మూ రీజియన్‌లో 29 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ కేవలం ఒక్క చోట మాత్రమే కాంగ్రెస్ గెలుపొందింది. అటు భాజపా మాత్రం జమ్మూలో తన పట్టు కొనసాగించింది. మొత్తంగా మెజార్టీ మార్కును సాధించిన నేషనల్ కాన్ఫరెన్స్`కాంగ్రెస్ కూటమి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్ :
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్యగోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు.

సంపాదకీయం

### కాశ్మీర్ ఫలితాలు

# బిజెపికి దెబ్బ !

కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించాల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్దీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా, ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు..వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు. దేశమంతా హర్షించింది. అయోధ్య రాముడి సమస్యకు ఇన్నాళ్లకు ఓ పరిస్కారం దక్కిందని దేశ ప్రజలు సంతోష పడ్డారు. అయితే రామ మందిరం నిర్మాణం పూర్తి చేశామన్న ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు దిగిన బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. అయోధ్య అసెంబ్లీ ఉన్న ఫైజాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని ఇండీ కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. అంటే ఇన్నేళ్ల కలను తీర్చిన అయోధ్య ప్రజలు చుట్టు పక్కల నియోజకవర్గాల వాళ్లు బీజేపీని తిరస్కరించారు. ఇది బీజేపీకి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. అంటే అయోధ్య ఆలయం వద్ద చుట్టుపక్కల ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. అయోధ్ అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన వారు ఆనందంగా లేరు. వారికి తగిన పరిహారం దక్కలేదు. తాజాగా రెండో షాక్ తగిలింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో విలీనం చేసినా ఫలితలం లేకుండా పోయింది. కారణం అప్పటికే అక్కడి హిందువులను తన్ని తరిమేశారు. దీంతో అక్కడ పూర్వం నుంచి ఉంటూ వచ్చిన హిందువులు, పండిట్లను కాశ్మీర్‌కు తిరిగి తీసుకుని రాలేక పోయారు. ఆర్టికల్ 370 రద్దు కోసం బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా వ్యూహం పన్నింది. ఫలితంగా కశ్మీర్ రాష్ట్రం హోదా కోల్పోయి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్త ప్రయాణం మొదలు పెట్టాయి. 370 రద్దు తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. పాకిస్థాన్ కబంధ హస్తాల్లోనూ..వేర్పాటు వాద శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్న కశ్మీర్‌ను పూర్తిగా దేశం చేతుల్లోకి తెచ్చుకునేలా.. చేసిన చర్యకు దేశభక్తితో ప్రజలంతా ఉప్పొంగిపోయారు. కానీ స్థానికంగా ఉన్నవారు మాత్రం పాక్ మనస్థత్వం నుంచి బయటపడలేదు. అందుకే అక్కడి ప్రజలు బీజేపీకి పట్టం కట్టలేదు. ఛాందసవాద పార్టీలకే ప్రజలు ఓటేశారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీని గద్దె దింపాలని కాంగ్రెస్ దేశంలోనే చాలా విపక్షాలు ఏకం చేసి ఇండీ కూటమిగా ఏర్పడ్డాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనంత పోటీ ఇచ్చింది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి. సొంతంగా 99 ఎంపీ స్థానాలు గెలుచుకుని బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించటమే కాదు..పార్లమెంటులో బీజేపీ ఆటలు సాగే అవకాశం లేనంత పెద్ద శక్తిగా నిలబడిరది. మొత్తంగా ప్రజలు నిత్యం ఎదురయ్యే సమస్యలకే ప్రాధాన్యం ఇస్తారని పాలకులు గుర్తించాలి. 370 ఆర్టికల్ రద్దు చేసినా ఇంకా అక్కడి ప్రజలు ఛాందసవాద పార్టీల గుప్పటి నుంచి బయటపడలేదు. దీనిని గుర్తించి బిజెపి తగు నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. విజయగర్వంతో కాకుండా వివేచనతో అడుగులు వేయకపోతే ఈ విజయాలు కూడా దక్కవని బిజెపి నాయకత్వం గుర్తిస్తే మంచిది.

# తెలంగాణలో బలపడడమే లక్ష్యం



## రేవంత్‌పై విమర్శలకు బిజెపి పదును

**హైదరాబాద్ (నినాదం):**

తెలంగాణలో బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడింది. అదేపనిగా అధికార కాంగ్రెస్‌ను విమర్శలుచేసే ప్రయత్నాలకు పదును పెడుతోంది. ప్రధాని మోడీ సహా నేతలంతా కాంగ్రెస్‌పై పడ్డారు. కేంద్రంలో తామిచ్చిన హామీలను అమలు చేయలేని వారు తెలంగాణలో మాత్రం అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్నారు. తమకో నీతి...తెలంగాణకో నీతి అన్న చందంగా బిజెపి నేతల తీరు ఉంది. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను వెంటనే ఆగం చేయాలన్న ఆతురత కనిపిస్తోంది.

పది నెలలకే తెలంగాణ ఆగమయ్యిందన్న భావనలో బిజెపి ఉంది. పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసి అలసిపోయారు. ఒక్కటంలే ఒక్క అవినీతి చర్యలపై చర్య తీసుకోలేదు. బిజెపి సెల్ఫ్‌గోల్ కారణంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు పరిస్థితులు సహకరించాయి. అయినా వారు రాజకీయ పరిస్థితులను గుర్తించడం లేదు. కోటి ఉద్యోగాల హామీని బిజెపి ఎప్పుడో మరిచి పోయింది. విభజన హామీలను తుంగలో తొక్కింది. ఇవన్నీ ఎవరు ప్రశ్నించాలి. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్టాన్రికి ఏ విధంగా సాయం వచ్చో ఆలోచించరు. ఎలా నిధులు తీసుకుని రావచ్చో పట్టించుకోరు. విలీన మండలాలపై మాట్లాడరు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడివడ్డ ఆంధ్రప్రదేశ్‌లో మిత్రపక్షాలతో కలిసి బిజెపి అధికారంలోకి వచ్చింది. అక్కడ కేవలం టిడిపి, జనసేన కారణంగా బిజెపి కొంత నిలదొక్కుకో గలిగింది. జగన్ పాలన కూడా ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. అరచాక పాలనతో విసిగి పోయిన ప్రజలు ఈ కూటమికి పట్టం కట్టారు. ఇందులో బిజెపి చేసిన ప్రయత్నం ఏమీ లేదు. ఇదంతా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి కృషిగానే గుర్తించాలి. అయితే ఇదంతా తమ ఘనతగా బిజెపి నేతలు భావిస్తున్నారు. అందుకే తెలంగాణలోనూ ఎలాగైన గంటకొట్టాలన్న ఆత్రుతలో ఉన్నారు. చంద్రబాబు నాయుడుకు భారతీయ జనతా పార్టీతో శాశ్వత మిత్రత్వం ఎప్పుడూ లేదు. గతంలో కూడా ఆయనను పొమ్మనలేక పొగపెట్టడంతో బిఎన్‌డిఎ కూటమి నుంచి బయటకు వచ్చారు. దీంతో జగన్‌కు పరోక్షంగా బిజెపి మద్దతు ఇచ్చింది. ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ అవినీతిపై బాకాలూదిన బిజెపి నేతలు ఒక్క కేసులోనూ తేల్చలేకపోతున్నారు. ఇకపోతే లడ్డూ వివాదం చంద్రబాబు నాయుడు లేవనెత్తగానే బిజెపి దేశవ్యాప్తంగా దానిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసింది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ప్రతిపాదిస్తున్న వారాహి డిక్లరేషన్ ప్రకారం దేశవ్యాప్తంగా సనాతన ధర్మ పరిషత్ ఏర్పడితే .. తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల్లోంచి వెళ్లిపోతుంది. ఇది చేయడానికి కేంద్రం ముందుకు వస్తుందా అన్నది ముఖ్యం. దీనికి చంద్రబాబు అంగీకరిస్తారా అన్నది మరీ ముఖ్యం. అందుకే ఇప్పుడు ఎపిని వదిలి తెలంగాణపై పడ్డారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని గోలపెడుతున్నారు. వ్యవసాయ చట్టాలతో వందలాది మందిని పొట్టన పెట్టుకుని, వెనక్కి తగ్గని మోడీ కాంగ్రెస్‌పై విమర్శలు చేయడంలోనే రాజకీయం ఉంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఢల్లీ, బీహార్, బెంగాల్, తమిళనాడు, అసోం రాష్టాల్ల్రో ఎన్నికలు రానున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కనుక మంచి ఫలితాలు సాధిస్తే కేంద్ర ప్రభుత్వానికి ఢోకా ఉండదు. అప్పుడు వారు అనుకున్నట్లుగా జమిలి ఎన్నికల జమానా కూడా రాగలదు. అయితే ఈ రాష్టాల్ర ఎన్నికల్లో బిజెపి మంచి ఫలి తాలు సాధించగలదా అనేది అనుమానమే.




ప్రస్తుతం జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల్లో బిజెపికి మిశ్రమ ఫలితాలు వచ్చాయి. అయినా తన ప్రయత్నాలు మరింత పక్కాగా అమలు చేసే క్రమంలో దక్షిణాదిలో విజయం సాధించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణలో రేవంత్ ప్రభుత్వాన్ని చీకాకు పెట్టాలని చూస్తోంది. రుణమాఫీ జరగలేదని, ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని వాదిస్తోంది. 2014లో తెలంగాణ రాష్ట్రం సాధించి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ స్వయంకృతాపరాధం కారణంగా బిజెపి ఈ స్థాయికి ఎదిగిందనడంలో సందేహం లేదు. తెలంగాణలో బలంగా ఉన్న కాంగ్రెస్‌ను మాటుమాయం చేసే ఆత్రుతలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు బిజెపి బలోపేతం కావడానికి దోహదపడ్డాయి. ఇదే అవకాశంగా ఇప్పుడు బిజెపి తన బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడిరది. దక్షిణాదిలో బలం పెంచుకోవాలని అనుకుంటున్న బిజెపి ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవద్దన్న సంకల్పంలో ఉంది. అందుకు తెలంగాణలో తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# లోక్‌సభ ఎననికల పరాభవంతో అప్రమత్తం

### సోషల్ ఇంజనీరింగ్‌పై భారీగా దృష్టి
### ప్రభుత్వ వ్యతిరేకతపై సానుకూల చర్యలు
### హ్యాట్రిక్ విజయం సాధించడంలో బిజెపి సక్సెస్

న్యూఢిల్లీ:

**లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి హరియాణాలో భాజపా వేగంగా పుంజుకొంది. సామాజిక ఇంజినీరింగ్ నుంచి ఎన్నికల వ్యూహాల వరకు అన్నింటికి పదును పెట్టింది. మోదీ`షా ద్వయం అన్నీ తామై రాష్ట్రంలో పార్టీని నడిపించారు. ఫలితంగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లో హరియాణాలో సీట్లు తగ్గడంతో భాజపా అప్రమత్తమైంది. దీనిని ఉపేక్షిస్తే.. రాష్ట్రం చేజారే ప్రమాదం ఉందని భావించింది.**

అభ్యర్థుల ఎంపిక నుంచి కుల సమీకరణల వరకు కసరత్తు చేసింది. ముఖ్యంగా జాతీయ స్థాయి నేతలతోకాకుండా.. రాష్ట్ర స్థాయిలోనే భాజపా ఈ పోరాటం చేయడం విశేషం. ప్రీపోల్స్, పోస్ట్ పోల్ సర్వేలు ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉందని కోడై కూసినా.. ప్రజలు మాత్రం కమలదళానికే పట్టం కట్టారు.

భాజపా సోషల్ ఇంజినీరింగ్ కూడా బలంగానే పనిచేసిందనే ప్రచారం జరిగింది. రాష్ట్రంలో జాట్ వర్గం కాంగ్రెస్ ఛత్రం కింద ఏకమవుతోందని భాజపా గ్రహించింది. దీనికి రెజ్లర్ల ఆందోళన కూడా తోడవడంతో బలమైన ఓబీసీ వర్గాన్ని తమ వైపునకు తిప్పుకొనేందుకు నాయబ్‌సింగ్ సైనీకి అధికార పగ్గాలు అందించింది. దీంతో ఆ రాష్ట్రంలో




జాట్ వర్సెస్ ఇతరులు అన్న పోరాటంలో పైచేయి సాధించింది. దీనికి తోడు దళితుల్లో బలమైన జాటవ్‌లు కాంగ్రెస్ పక్షం వహించగా.. వారిలో మిగిలిన కులాలు భాజపా వైపు మళ్లాయి. అగ్రకులాలు, పంజాబీలపై భాజపా ఎక్కువగా ఆధారపడిరది. ఈక్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో నష్టంతో వెంటనే తేరుకొని.. పార్టీ రాష్ట్ర పగ్గాలను బ్రాహ్మణవర్గానికి చెందిన మోహన్‌లాల్ బదోలికి అప్పగించింది. రాష్ట్రంలో ఈ వర్గం ఓట్లు 7.5శాతం ఉంటాయి. 11 సీట్లను ఈ వర్గానికి కేటాయించింది. సాధారణంగా రాష్ట్రంలోని అగ్రకులాలు, పంజాబీల్లో ఎక్కువ కుటుంబాలు దేశ విభజన తర్వాత వలస వచ్చి స్థిరపడ్డవే. వీరు గ్రాండ్ ట్రంక్‌రోడ్ మార్గంలోని అర్బన్ నియోజకవర్గాల్లో అధికంగా ఉంటారు. 2014, 2019 ఎన్నికల్లో వీరే భాజపాకు మద్దతుగా నిలిచారు. మరోవైపు కాంగ్రెస్ జాట్`దళిత్ కూటమి ఏర్పాటుచేసింది. భాజపా యాంటీ జాట్ కూటమితో హస్తం పార్టీ దూకుడు తగ్గించాల్సి వచ్చింది. ముఖ్యంగా జాట్ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే.. అర్బన్ ఓట్లను కోల్పోవచ్చనే ఆందోళన చెందింది. దీంతో సీఎం అభ్యర్థి పేరు ప్రకటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలో జేజేపీ హఠాత్తుగా మద్దతు ఉపసంహరించిన సమయంలో పార్టీ అధికారం చేజారకుండా కాపాడుకోగలగడం ఎన్నికల్లో కలిసొచ్చింది. మహిళలు కేంద్రంగా భాజపా ఎన్నికల ప్రచారం సాగింది. ఫలితంగా అతివల్లో ఆ పార్టీపై కొంత సానుకూలత ఉంది. రైతు ఆందోళన వల్ల వచ్చిన ప్రతికూల ఇమేజీ నుంచి బయటపడటానికి ఈ ఏడాది ఆగస్టులో 24 పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించింది. ఓ రకంగా ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించిందనే చెప్పాలి. ఈసారి నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి 10 ఇండస్ట్రియల్ కారిడార్లను రాష్టాన్రికి తీసుకొస్తామన్న హామీ యువతపై పనిచేసింది. వీటిద్వారా 50,000 ఉద్యోగాలు ఇస్తామని పార్టీ పేర్కొంది. అగ్నివీర్‌ల అంశం రాష్ట్రంలో కమలం పార్టీని చాలాకాలం ఇబ్బందిపెట్టింది. దీనికి చెక్‌పెడుతూ.. వారికి 10శాతం రిజర్వేషన్లు ఇస్తామనడంతోపాటు.. బ్యాంకు రుణాల మంజూరు సరళతరం చేస్తామన్న హామీ పని చేసింది. నీరజ్ స్వర్ణపతకం సాధించిన తర్వాత ఆ రాష్ట్రంలో స్పోర్ట్స్ కల్చర్‌ను భాజపా సర్కారు బాగా ప్రోత్సహించిందన్న పేరు కూడా యువతలో మంచి ఇమేజీని తీసుకొచ్చింది. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం టాప్స్ వంటి అంశాలు కలిసొచ్చాయి. తాజాగా తాము తిరిగి ప్రభుత్వంలోకి వస్తే 'ఒలింపిక్ నర్సరీ'లను ఏర్పాటుచేస్తామని ఆ పార్టీ పేర్కొంది. అసలే ప్రభుత్వ ఉద్యోగాల్లో అవినీతి తీవ్రంగా ఉందని యువత మథనపడుతుంటే.. ప్రతీ 50 ఓట్లకు ఓ ఉద్యోగాన్ని ఇస్తామంటూ కాంగ్రెస్ నేతలు కొందరు ప్రచారం చేశారు. సిఫార్సుల ఆధారంగా కొలువులంటూ చేసిన ప్రచారం ప్రతిభావంతులైన యువతను భయపెట్టింది. దీనిని భాజపా బలంగా ఓట్ల రూపంలో మలుచుకొంది. మేవాత్‌లో కొంతకాలం క్రితం జరిగిన అల్లర్లతో కొన్ని వర్గాల ఓటర్లు భాజపాకు అనుకూలంగా మారారు. ఎన్నికల్లో భారీ ఎత్తున పాల్గొని ఓటు వేయడం కమలానికి కలిసి వచ్చింది.

మోదీ ఈ సారి హరియాణాలో ఎన్నికల్లో ర్యాలీలను గణనీయంగా తగ్గించుకొని కేవలం నాలుగుకే పరిమితం చేశారు. ఈ ఎన్నికలను రాష్ట్రస్థాయిలోనే పోరాడేట్లు భాజపా హైకమాండ్ వ్యూహ రచన చేసింది.

ప్రభుత్వ వ్యతిరేకతకు కళ్లెం వేసేలా.. ముఖ్యమంత్రి ఖట్టర్‌ను మార్చేసిన భాజపా దాదాపు సగంమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లను నిరాకరించింది. దీంతో ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులపై ఉన్న బలమైన వ్యతిరేకతకు చెక్ పెట్టినట్లైంది. మొత్తం 60 మంది కొత్తవారికి అవకాశాలు ఇచ్చింది. మంజూ హుడా, యోగేషన్ బైరాగి, కృష్ణకుమార్, ఆర్తిసింగ్ రావ్ వంటి వారున్నారు. భాజపాకు అహిర్వాల్ బెల్ట్ ఈసారి కూడా బలమైన అండగా నిలిచింది. గురుగ్రామ్, రేవరి, మహేంద్రఘడ్ ప్రాంతాలు దీనిలోకి వస్తాయి. ఈ బెల్ట్‌లోని 28 అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా అర్బన్ ఓటర్లు ఉన్నారు. వారు కమలం పక్షం వహించడం కలిసొచ్చే అంశం. 2019లో హరియాణాలో మిగిలిన ప్రాంతాల్లో సీట్లు తగ్గినా.. ఈ ప్రాంతం మాత్రం గతం కంటే ఒకటి ఎక్కువే భాజపాకు అందించింది. లోక్‌సభ ఎన్నికల్లో గురుగ్రామ్, రోప్ాతక్, భివానీ`మహేంద్రఘడ్‌లోని 11అసెంబ్లీ సెగ్మెంట్లలో 10 కమలం పక్షమే వహించాయి.



మోహినీ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీవారు
మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, నినాదం :**

తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది. మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శీవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.

# అనుమతు"లెక్క"డా..?

## అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

- మున్సిపాలిటీ తరహాలో పంచాయతీల్లో భవనాలు
- అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యం
- చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు
- స్థానిక ప్రజానికం ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం
- కలెక్టర్ సాబ్ జర దేకోజీ..

**ఖమ్మం రూరల్ అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**

**జిల్లాలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీలైన ఏదులాపురం, పెద్దతండ లో పాలన ఇష్టానుసారంగా నడుస్తుంది.. భూ యజమానులతో పాటు నిర్మాణదారుడు సైతం తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు... మున్సిపాలిటీ, కార్పొరేషన్ తరహాలో ఈ నిర్మాణాలు చేపట్టడం శోచనీయం... ఆయా మున్సిపాలిటీలో అధికారుల అనుమతులు వచ్చిన తర్వాతనే భవన నిర్మాణాలు చేస్తూ ఉంటారు.. కానీ ఈ పంచాయతీల్లో అంత నా ఇష్టం అంటూ నిర్మాణాలు చేపడుతున్నారు.. అయినా కూడా సంబంధించిన అధికారులు అటువైపు చూడకపోవడం విశేషం..**

జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న ఏదులాపురం, పెద్ద తండా పంచాయతీల్లో నాలుగు నుంచి ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న పంచాయతీ అధికారులు కిమ్మనకుండా ఉండడం కారణమేంటో అర్థం కావడం లేదు .



### ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులెవరు... ?

ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడితే ప్రమాదాలు జరిగితే దానికి బాధ్యులు ఎవరు వహిస్తారు... ఐదంతస్తుల భవనాలు నిర్మించేటప్పుడు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు తప్పనిసరిగా భూమిని పరీక్షించి ఎన్ని నిర్మాణాలు చేపట్టాలో వారు సూచిస్తారు.. కానీ ఈ పంచాయతీల్లో అంతా మా ఇష్టం అన్నట్టుగానే వ్యవహరిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంలో అనేక ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.. గ్రామంలో గతంలో చేపట్టిన భవనాలను రేమోడల్ తరహాలో నిర్మాణాలు చేపట్టి వాటిపైన ఐదు అంతస్తులు భవనాలను నిర్మించడం వలన ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని స్థానిక ప్రజానికం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఎందుకంటే గతంలో నిర్మించిన భవనాలకు పటిష్టమైన పునాదులు లేకపోవడంతో, వాటి పైనే తాత్కాలికంగా నిర్మాణాలు చేపట్టడంతో పక్కన ఉన్న నివాసదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ భవనాల నిర్మాణం పటిష్టంగా చేపట్టక పోవడమే అందుకు కారణాలు. ఈ విధంగా ఈ గ్రామపంచాయతీల్లో అనేక నిర్మాణాలు చేపట్టడం జరిగింది.. అయినా పంచాయతీ అధికారులు అటువైపుగా చూడకపోవడం శోచనీయం..


### కలెక్టర్ సార్ జర దేకో జీ...

గత జిల్లా పంచాయతీ అధికారులు తమ ఇష్టానుసారంగా పరిపాలన గ్రామాల్లో కొనసాగించారు.. వారి తరహాలోనే గ్రామంలో ఉన్న అధికారుల సైతం వారి బాటలోనే పడుతూ ప్రభుత్వ నిబంధనలు తోసిపుచ్చుతూ నిద్ర వ్యవస్థలోకి జారుకు న్నారు. దీంతో భూ యజమాను లతో పాటు నిర్మాణదారులు తమ ఇష్టానుసా రంగా పంచాయతీ పరిధిలో నిర్మాణాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. కానీ పంచాయతీ అధికారులు అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపట్టడంతో పక్కా నివాసదారులకు అనేక అగచాట్లకు గురవుతున్నారు. ఈ విషయంపై అనేకసార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించకపోవడం విచారకరం. ఐదంతస్తుల భవనాల నిర్మాణదారులకు ఆయా పార్టీ నాయకులు సపోర్టు ఉండడంతో భయపడి పంచాయతీ కార్యదర్శులు అటువైపుగా కన్నెత్తి చూడటం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ విషయంపై కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ పరిధిలో నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు...

### స్పందించని మండల అధికారులు... ?

అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించాల్సిన అధికారులు నమ్మకు నిరెత్తినట్లు ఉంటున్నారు.. పంచాయతీ అధికారులు ఏ విధంగా ఉంటున్నారో అదే తరహాలో మండల అధికారుల సైతం ఉండడం ప్రజలను ఆశ్చర్యార్థకానికి గురిచేస్తుంది.. అక్రమ నిర్మాణదారుల దగ్గర నుండి చేతివాటం ప్రదర్శిస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లేకపోతే వాటి యజమానులకు నోటీసులు ఇచ్చి కూల్చివేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం మున్సిపాలిటీ, కార్పొరేషన్ పరిధిలో మాత్రమే అనుమతులతో 5 అంతస్తులు పైబడి నిర్మాణాలు చేపడుతూ ఉంటారు. కానీ పంచాయతీ పరిధిలో ఇలాంటి నిర్మాణాలు ఎక్కడ జరగలేదు.. జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న ఈ రెండు పంచాయతీల్లో ఇంత తంతు నడుస్తున్న అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండడం కారణమేమిటి..

# ఇంద్రవెల్లి మృతవీరులు మృత్యుంజయులు




**మణుగూరు అక్టోబర్ 8( నినాదం న్యూస్):** గతవారం చత్తీస్గడ్ రాష్ట్రంలో అబూజ్మాడ్ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్కౌంటర్తో మావోయిస్టు పార్టీ అతలాకుతలమైంది. ఎన్కౌంటర్లో 31 మంది మృతి చెందటం పార్టీని అతలాకుతలం చేసింది. ఎన్కౌంటర్ ఎలా జరిగింది? దానిపై పూర్తి సమాచారాన్ని మావోయిస్టు పార్టీ ఇవ్వకపోయినా, తీవ్ర అన్వేషణ ప్రారంభించినట్లు సమాచారం. భారీ ఎన్కౌంటర్లో 31 మంది మృతి చెందటం మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడినట్లు పార్టీ రగిలిపోతోంది. మరణించిన మావోయిస్టులు అందరూ ఇంద్రావతి నది ఏరియా కమిటీ వాళ్లేనని పోలీసులు ప్రకటించారు. ఇంద్రవెల్లి మృతవీరుల మృత్యుంజయులు అంటూ శత్రు సైన్యానికి ప్రతీకారం తప్పదంటూ మావోయిస్టు పార్టీ హెచ్చరికలు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీ జగన్ పేరిట లేక విడుదల చేశారు. ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఎన్కౌంటర్ జరిగినట్లు ఆయన లేఖ ద్వారా పేర్కొన్నారు. ఇంద్రావతి నది ఏరియా కమిటీ సభ్యులు మృతిపై మావోయిస్టు పార్టీ లేక ద్వారా శ్రద్ధాంజలి ఘటించింది. ప్రతీకారం తప్పదు అంటూ హెచ్చరికలు చేస్తూ చత్తీస్గడ్ తెలంగాణ పోలీసులకు సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వము 2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా ప్రకటిస్తామని ఆదేశాలు జారీ చేసింది. మావోయిస్టు పార్టీ కూడా అందుకు సవాల్గా ప్రతీకార్యం తప్పదంటూ అంతకు రెట్టింపు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని లేక ద్వారా హెచ్చరించారు. మావోయిస్టుల హెచ్చరికలు నేపథ్యంలో తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొని ఉంది. రెండు రాష్ట్రాల్లో పోలీసుల అప్రమత్తమయి గాలింపు చర్యలు చేపట్టారు. ఇంద్రవెల్లి మృతుల పోరాట స్ఫూర్తిగా కొమరం భీమ్ పోరాటం తప్పదంటూ మావోలు హెచ్చరికలు జారీ చేశారు. హెచ్చరికలు నేపథ్యంలో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో గ్రామాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందని భయంతో వణికి పోతున్నారు. ఇంద్రావతి సరిహద్దు ప్రాంతాల్లో గోదావరి సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కూడా సమీక్షిస్తూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను అప్రమత్తం చేసినట్లు సమాచారం.

## దుర్గామాతను దర్శించుకున్న హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ చింతల్ 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవాలలో కుత్బుల్లాపూర్ నియోజక`వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు. కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, కుత్బుల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, చింతల అశోక్, 128 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి, ఐఎన్టిసి నాయకులు నాగరాజు, నారాయణరెడ్డి, వరదరాజ్, శేఖర్, లక్ష్మణ్, బాలు,బాలయ్య, పురుషోత్తం, ప్రేమ్ కుమార్, మహిళ నాయకులు శివకుమారి, కమల, మంజు, శారద, ఉమ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు

# ప్రతీక బతుకమ్మ పండుగ

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , కలెక్టర్ రాహుల్ శర్మ**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని అన్నారు. ప పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని ఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నదని తెలిపారు. బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని, బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనదుర్గ అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

## నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి







**కొల్చారం, అక్టోబర్ 8:( నినాదం న్యూస్):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎడపాయల ప్రాంగణంలోని గోకుల్ హాల్లో ప్రతిష్టించిన దుర్గామాతకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ఎడపాయల వన దుర్గ భవానిని దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలు పాటిస్తూ అధికారిక లాంచనాలతో ఎమ్మెల్యే కు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నీటి ప్రవాహం కారణంగా రాజగోపురంలో పూజలు అందుకుంటున్న వన దుర్గ భవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రవహిస్తున్న గంగమ్మను చేతితో స్పృశించి కుటుంబ సభ్యులతో సహా తలపై జల్లుకున్నారు. ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ అదిపరాశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి ఆశీస్సులు అందరిపై వుండాలని అమ్మ వారి కృపా కటాక్షాలలో ఈ ప్రాంతం అంతా పాడీపంటలతో సుభిక్షంగాఉండి సమస్త ప్రజానీకం ఆయు రారోగ్యలతో వుండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకు ఉల్లాసాన్ని కలిగించి, అలసత్వాన్ని దూరం చేసి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయి అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తే శుభం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటు డైరెక్టర్లు కొమ్ముల యాద గౌడ్, బాగా రెడ్డి, మండల బి ఆర్ ఎస్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సాయిని సిద్ధి రాములు, ఆరే రవీందర్, మల్లేశం, చిట్యాల యాదయ్య,ఇతర నాయకులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు..

# అటకెక్కిన మాస్టర్ ప్లాన్..

- ఎనిమిదేండ్లుగా ప్లాన్కే పరిమితం
- కార్యాచరణ దాల్చని హేమాచల క్షేత్రం ఆధునీకరణ
- భక్తుల సహకారంతోనే అభివృద్ధి పనులు
- యాదాద్రి, భద్రాద్రి తరహాలో ఆధునీకరిస్తే మరింత సందర్శకులు పెరిగే అవకాశం
- అధికారులు, ప్రభుత్వం దృష్టి పెట్టాలంటున్న భక్తులు, సందర్శకులు



మాస్టర్ప్లాన్ను పరిశీలిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే మాధవ రెడ్డి (ఫైల్)



నమూనాలను విడుదల చేస్తున్న మాజీ మంత్రి చందులాల్ ( ఫైల్ )

**మంగపేట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):** రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయ ప్రాంగణం, ఆలయ సమీప ప్రాంతాలను మరింత ఆధునీకరించడం కోసం చేపట్టిన మాస్టర్ ప్లాన్ కేవలం కాగితాల మీద ప్రతిపాదనలకే పరిమితమయింది. మాస్టర్ ప్లాన్ రూపొందించి దాదాపు ఎనిమిదేండ్లు అవుతన్నా అప్పటి నుండి ఇప్పటి వరకు హేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయ ఆధునీకరణపై తగిన శ్రద్ధ చూపించకపోవడంతో మాస్టర్ ప్లాప్ అతీ గతీ లేకుండా పోయింది. గత కొంతకాలంగా ఆలయంలో జరిగిన కొన్ని అభివృద్ధి పనులు కూడా భక్తుల, దాతల సహకరంతో జరిగినవే. శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి ఆలయ ప్రాంగణం, ఆలయ సమీప ప్రాంతాలను ఆధునీకరించేందుకు మాస్టర్ ప్లాన్ చేపట్టేందుకు 2016 డిసెంబర్ 17న అప్పటి తెలంగాణ ఎండోమెంట్ స్థపతి వల్లి నాయగం, అప్పటి ఉమ్మడి వరంగల్ ఎండోమెంట్ ఏఇ రమేష్, వేములవాడ ఆలయ ఆర్కెటెక్ బృందం సభ్యులు ఇ. ముక్తేశ్వర్, పి. నాగరాజు తదితరులు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ ఆలయాన్ని సందర్శించి ఆలయాన్ని, ఆలయ ప్రాంగణాన్ని, ఆలయ సమీప ప్రాంతాలను పరిశీలించారు.

### పలు ప్రతిపాదనలతో మాస్టర్ ప్లాన్....

ఆలయాన్ని ఆధునీకరించేందుకు మాస్టర్ ప్లాన్ కోసం 2016 డిసెంబర్ 17న అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరా చందులాల్ సూచన మేరకు ఎండోమెంట్ ఆఫీసర్లు, ఆర్కెటెక్ బృందం సభ్యులు ఆల యాన్ని సందర్శించి పలు ప్రతిపాదనలతో మాస్టర్ ప్లాన్ చేపట్టారు. ఆలయ ముఖ ద్వారం వెడల్పు పెంచడం కోసం అవకాశం ఉందా అని పరిశీలించారు. ఆలయ ధ్వజ స్థంభం శిధిలావస్థకు చేరడంతో నూతన ధ్వజ స్థంభ ప్రతిష్ఠ, గరుడాలయం, బలి పీఠం మరమ్మత్తుల విషయం, భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన అభివృద్ధి పనులు. చేపట్టాల్సిన మార్పులు తదితర విషయాలపై ఆర్కెటెక్ బృందం సభ్యులు, ఆలయ అర్చక బృందం, అప్పటి ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ప్రధాన ఆలయం దిగువన ఇరువైపులా ఉన్న మెట్ల వద్ద కొన్ని ఉప ఆలయాలు ( ఆళ్వార్ టెంపుల్స్) నిర్మించే ప్రతిపాదనల విషయంపై చర్చించారు. ఆలయ సమీపంలోని చింతామణి జలధారను సుందరంగా ఆధునీక రించాలని, ఉత్సవ వేడుకల సందర్భంగా భక్తులు కూర్చునే వేదిక ఆవరణ పెంపుపై



అవకాశాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనుల గురించి ఎండోమెంట్ ఆఫీసర్లు, ఆర్కెటెక్ బృందం సభ్యులు మాస్టర్ప్లాన్తో రాగా ఆ సమ యంలో శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారి దర్శనం కోసం వి చ్చేసిన అప్పటి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. చింతామణి జలధారను ఆధునీకరించడం కోసం అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరా చందులాల్, ఎండోమెంట్, టూరిజం శాఖ ఆఫీసర్లు 2017 జనవరి 9న మూడు రకాల నమూనాలను ( మోడల్స్)ను పత్రికలకు సైతం విడుదల చేశారు.

### అతీ గతీ లేని మాస్టర్ ప్లాన్ భక్తుల సహకారంతోనే అభివృద్ధి పనులు

శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయం. ఆలయ ప్రాంగణం. ఆలయ ఆవరణ ప్రాంతం మరింత ఆధునీకరణ కోసం ఎండోమెంట్ అధికారులు, ఆర్కెటెక్ బృందం సభ్యులు 2016లో రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు చేయడంలో ఎండోమెంట్ శాఖ ఆఫీసర్లు, టూరిజం శాఖ ఆఫీసర్లు తగిన శ్రద్ధ చూపింపకపోవడంతో ఎనిమిదేండ్ల క్రితం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అటకెక్కినట్లయింది. రూపొందించిన మాస్టర్ప్లాన్ అమలు చేయడంలో ఎండోమెంట్, టూరిజం శాఖలు ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడంతో ఆలయానికి విచ్చేసిన భక్తులు ఇచ్చిన విరాళాలతో మాత్రమే ఆలయం, ఆలయ ప్రాంగణంలో కొన్ని ఆధునీకరణ,అభివృద్ధి పనులుజరిగాయి. ఆలయ ప్రాంగణంలో ముగ్గురు ఆళ్వారుల విగ్రహాల ప్రతిష్ఠ, విశ్వక్షేనుడు విగ్రహం పునప్రతిష్ఠ కార్యక్రమాలు సైతం ఆలయ ఈఓ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సుమారు నాలుగేండ్ల క్రితం జరిగాయి. సర్వ శ్రేయో నిధి (సీజీఎఫ్) నిధుల నుండి స్వామివారి కళ్యాణ మండపంను పెంచడంతో పాటు భక్తుల,దాతల సహకారంతో నూతన సంభ ప్రతిష్ఠతోపాటు ఆలయ ప్రాంగణంలో కొన్నిఅభివృద్ధి పనులు జరిగాయి.

### యాదాద్రి భద్రాద్రి తరహాలో ఆధునీకరిస్తే సందర్శకులు పెరిగే అవకాశం

యాదాద్రి భద్రాద్రి తరహాలో శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తే ఆలయానికి భక్తులు, సందర్శకులు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఆలయానికి విచ్చేసిన భక్తులు విడిది చేయడానికి వసతి సౌకర్యం ప్రస్తుతం లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి ఆలయాని విచ్చేసిన భక్తులు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. ఆలయానికి విచ్చేసి భక్తులకు వసతి సౌకర్యాల కోసం ఆలయ సమీపంలో కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించి వసతి సౌకర్యం కల్పించితే దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు, సందర్శకులు వసతి సౌకర్యం కోసం ఇబ్బందులు పడే అవకాశం తక్కువగా ఉంటుంది.

### అధికారులు దృష్టి పెట్టాలంటున్న భక్తులు, సందర్శకులు

శ్రీహేమాచల క్షేత్రం అభివృద్ధి కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ వంద శాతం అమలు అయ్యేలా ఎండోమెంట్ శాఖ అధికారులు, టూరిజం శాఖ అధికారులు దృష్టి సారించాలని, పాలకులు కూడా తగిన చర్యలు చేపట్టాలని ఆలయానికి విచ్చేసే భక్తులు, సందర్శకులు కోరుతున్నారు.

### నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

# బతుకమ్మ ఉత్సవాలు

**యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు 2కె రన్**

## కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 8( నినాదం న్యూస్ )** బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రేపు కలెక్టరేట్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణలో సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,మెదక్ ఆర్డిఓ రమాదేవి, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస రావు, మెప్మా పిడి ఇందిరా, సంబంధిత ఇతర శాఖల అధికారులతోలతో కలసి కలెక్టర్ సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద లైటింగ్, మంచినీటి సౌకర్యం. సౌండ్ సిస్టం బతకమ్మ జరిగే అన్ని ప్రాంతాల్లో తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ మెప్మా ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణ ఆవరణలో సాంప్రదాయ వంటకాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం నుండి రాందాస్ చౌరస్తా వరకు2కేర్ నిర్వహణకు మహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు నీళ్లలోకి దిగకుండా భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ఠ పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు ఆయా చెరువుల వద్ద గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం పోలీస్ యంత్రాంగం తరపున పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.

# భద్రకాళి బండ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- భద్రకాళి చెరువు, బొంది వాగు నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్8 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట భద్రకాళీ బండ్ పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఉదయం వేళ వాకర్స్ తో కలిసి భద్రకాళి బండ్ ఆవరణ మొత్తం పరిశీలించారు.బొంది వాగు నాలా డైవర్షన్ పై ప్రత్యామ్నాయ మార్గం చేయాలనీ తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, చెరువులను అక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ప్రజలపై కూడా ఉన్నదని తెలిపారు. భద్రకాళి బండ్ సుందరికారణ పనులు వేగవంతం చేయాలని, భద్రకాళి చెరువు పరిసరా ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క తక్షణమే అధికారులు అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ సమీపించిన వేళ భక్తుల ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు.వాకర్స్ తో సరదాగా ముచ్చటించారు.అనంతరం 31 వ డివిజన్ కనక దుర్గా కాలనీలోని కనక దుర్గ దేవాలయం అభివృద్ధి లో భాగంగా రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగ నిర్ధారణపై నిర్లక్ష్యం చేయొద్దు

- క్రమపద్ధతిలో మందులు వాడేలా ప్రోత్సహించాలి
- ఓరియంటేషన్ శిక్షణలో డాక్టర్ సత్యేంద్రనాథ్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అనుమానిత క్యాన్సర్ రోగ నిర్ధారణపై నిర్లక్ష్యంచేయవద్దని, నిర్ధారణ, చికిత్సకు రిఫరల్ సెంటర్స్‌కు ఆలస్యం చేయకుండా పంపించడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జరగబోయే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని డాక్టర్ సత్యేంద్రనాథ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ములుగు కార్యాలయంలోని మీటింగ్ హాల్లో అసంక్రమిత వ్యాధులపై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్నిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈనాటి శిక్షణ కార్యక్రమానికి, డబ్ల్యూహెచ్ఓ నుండి వచ్చిన డాక్టర్ సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ 30 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వివరాలను ఎన్సిడి ఆన్లైన్ , ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో పొందుపర్చాలన్నారు. రోగ నిర్ధారణ ఐన వారికి మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ కు మందుల పంపిణీ మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు చేసి ఆ మందులను క్రమ పద్ధతిలో వాడేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ , అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ ,జిల్లా పిల్లల ఆరోగ్యం ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రణధీర్, కీటక జనిత టిబి నియంత్రణ అధికారి డాక్టర్ భవ్య శ్రీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి సంపత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఫార్మసిస్టులు, డిడిఎం, డిపిఓ మహిళా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**కోదాడ, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):** పట్టణంలోని శ్రీనివాస నగర్ లో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా కమిటీకి అనేకమంది దాతలు సహాయ సహకారాలు అందించడం వలన వినాయక చవితి ఘనంగా నిర్వహించాము. వాటితోటే ఈ బతుకమ్మ సంబరాలు కూడా మహిళల కోరిక మేరకు నిర్వహిస్తున్నాము. మాకు సహకరిస్తున్న వార్డు పెద్దలకు, వివిధ హోదాలో ఉన్న నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతోటి తయారు చసిన బతుకమ్మలను తీసుకు వచ్చి నృత్యాలు చేశారు. ఈ బతుకమ్మ సంబరాలు విద్యుత్ కోతలతో కొంత మేరకు ఇబ్బందులు పడిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి అని మహిళలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 54 కేజీల గంజాయి స్వాదీనం



**చౌటుప్పల్, అక్టోబరు 8 (నినాదం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 54 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పంతంగి టోల్ ప్లాజా వద్ద మంగళవారం భువనగిరి ఎస్ఓటి బృందంతో కలిసి వాహనాన్ని తనిఖీ చేస్తుండగా, ఎంహెచ్02సిబి1335 నెంబర్‌గల కారులో తరలిస్తున్న గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నాసిక్ జిల్లా దూగావ్ గ్రామానికి చెందిన ప్రకాష్ జ్ఞానేశ్వర్ జాదవ్ (24), కంకూరి గ్రామానికి చెందిన నవనాథ్ బాబన్ మోహితే(34), రాజంగావ్ గణపతి ధర్మ అక్షోబా తువార్ (50) నిందితుల నుంచి కారుతో పాటు 4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండల కేంద్రము లోని పెద్ద చెరువులో మంగళవారం ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి హాసన్ పర్తి చెరువులో 80 వేల పిల్లలకు గాను తొలివిడతగా 40వేల చేప పిల్లలను చెరువులో వదిలివేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే,మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.హాసన్ పర్తి మత్స్యకారులసంఘం వారు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నారని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ కులస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో టీఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని, ఆ గొప్పతనం బతుకమ్మ పండుగలో కనబడుతుందన్నారు. బతుకమ్మ అంటే ఒక శక్తి అని ఆ శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని, జిల్లా ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర సంపత్ రావ్ , జిల్లా కల్లెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, ములుగు తహాసిల్దారు విజయ్ భాస్కర్, డిడబ్ల్యుఓ శిరీష, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య , అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూలను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో ఉంది

- మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు
- డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, వైద్యాధికారి గుగులోత్ రవి నాయక్



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 08(నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే సంస్కృతి ఉందని డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య అధికారి గుగులోత్ రవి నాయక్ ఆధ్వరంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళా సిబ్బందులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అమర్చి ఆడి పాడారు.డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ కూడా సిబ్బందిలతో కలిసి బతుకమ్మ ను ఆడారు.బతుకమ్మను దేవతగా కొలిచి భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా తెలంగాణ లో ఆడపడుచులు ఆ పండుగను జరుపుకుంటారన్నారు. మహిళలు చైతన్యం పెరిగి అందరూ ఒకే చోట కలిసిమెలిసి ఆనందంగా ఉండడానికి ఈ పండగ దోహదపడుతుందన్నారు. అతివేగంగా టెక్నాలజీ మారుతున్న కాలంలో భవిష్యత్ తరాల వారికి కూడా బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందన్నారు.నేటి యువత కూడా బతుకమ్మ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకోవాడానికి ముందుకు వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డి పి హెచ్ ఎన్ మంగమ్మ,నర్సింగ్ సూపర్డెంట్ విజయలక్ష్మి, సూపర్వైజర్ సుదర్శన్,లక్ష్మి,మాధవి,స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించాలని అధికారులకు ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, గాంధీ నగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ మరియు నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచినీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, అలాగే కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ల నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టు సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వాటి ఆచరణీయతను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవి ఆలయంలో.. ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్8 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ నయీమ్ నగర్ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో ఉన్న శ్రీ సర స్వాతి దేవి ఆలయంలో వాగ్దేవి కాలేజీ గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ చందుపట్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత ఉత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి.

## పురుషోత్తంరెడ్డికి నివాళి



**కోదాడ ( అనంతగిరి) అక్టోబర్ 8 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శిస్తున్న నేపథ్యంలో అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల సైతం మంగళవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో ఉత్తంకుమార్ రెడ్డిని, వారి సతీమణి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని పరామర్శించి పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కనగాల వీరయ్య, గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నాయకులు మర్రి సంతోష్, గాదె రామారావు, ఉయ్యాల వీరయ్య గౌడ్, శీలం నాగేంద్రబాబు, పూల దాసు రామయ్య,ఐతన బోయిన సురేష్ ఉన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ నర్సంపేటకి రెండవ పార్థివ దేహం అప్పగింత




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో ని వరంగల్ 23 వ డివిజన్ వరంగల్ కొత్తవాడ నివాసి విష్ణు దాసు గోపాల్ రావు (65) అనారోగ్యం తో గ్రేటర్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మంగళ వారం మరణించారు. కుటుంబ సభ్యులు, సోదరులు రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, మనుమడు, మనవరాలు విశాల భావంతో స్వచ్ఛందంగా నేత్ర, శరీర దానమునకు ముందుకు రాగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ కి, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ స్రవంతి, అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, సతీష్ కు పార్థివ దేహాన్ని అప్పగించనైనది.ఈ పార్థివ దేహం మెడికల్ విద్యార్థులకు వైద్య చదువుతోపాటు, శాస్త్ర పరిశోధనకు ఉపయోగపడుతుందని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు.తదనంతరం వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు లక్ష్మణ్ ద్వారా నేత్ర కార్నియా సేకరణ నేత్రదానం చేయనైనది.ఈ నేత్రదానముతో ఇద్దరి అందులకు చూపునిచ్చిన వారైనారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట కు రెండవ పార్థివ దేహాన్ని అందించిన కుటుంబ సభ్యులకు, అసోసియేషన్ ప్రతినిధులకు ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ధన్యవాదములు తెలిపారు.పార్థివ దేహాన్ని ప్రస్తుతం కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ నందు ఎంబాలింగ్ (పార్థివ దేహంలో కెమికల్ తో కూడిన ఇంజక్షన్ ఇచ్చి శుద్ధి చేయడానికి) అప్పగించడం జరిగినది. నర్సంపేట మెడికల్ కాలేజీలో ఈ సౌకర్యం ప్రస్తుతం లేనందున కేఎంసీల అప్పగించడమైనది. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు శంకరమూర్తి, పద్మ, ప్రజ్ఞ,అసోసియేషన్ అధ్యక్షులు కె మల్లారెడ్డి, డి రాజమౌళి, ఉపాధ్యక్షులు కే శంకర్ రావు యాదవ్, ప్రధాన కార్యదర్శి మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ, సలహాదారు, డాక్టర్ ఎ రాజేంద్రప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 ( నినాదం న్యూస్) :** కనక దుర్గాదేవి ఆశీస్సులు వార్డు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పుర వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గోనె అశోక్ , ఉత్సవ సమితి సభ్యులు గోనె విజయ, రేబెల్లి సుజాత, నాగమ్మ, బుక్క వెన్నెల,రమ్య ,శ్రీశైలం, గోపి, నవీన్ ,ప్రవీణ్,ఉపేందర్ ,మధు ఇతరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికే మహిళాశక్తి క్యాంటీన్లు

- ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందన
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి ఆదాయాబివృద్ధి కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కాంటీన్లు లో వివిధ రకాల.పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు నాణ్యతకు మారుపేరుగా మహిళా శక్తి క్యాంటీన్‌లు ఉండనున్నట్లు తెలిపారు. కాంటీన్లులో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు రుచి చూసిన వారు ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి నిర్మూలనకై నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**బెల్లంపల్లి అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లిలో గంజాయి నిర్మూలనకై ఉక్కుపాదం మోపుతామని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు గంజాయి సేవించే వారి ఇండ్లలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతు యువత చిన్నవయసులో చెడు వ్యసనాలకు గంజాయికి బానిసలుగా మారి తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.గంజాయి కి అలవాటు పడి ఆర్థికంగా,శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని,కొంతమంది యువత,విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బులు సంపాదించాలని పక్క రాష్ట్రాల నుండి గంజాయి తీసుకువచ్చి విక్రయాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా గంజాయి సేవించే వారిపై చర్యలు తప్పవని,ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు,సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.ఈ తనిఖిలలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి



**సిర్పూర్, అక్టోబర్ 08(నినాదం న్యూస్):**
నియోజకవర్గంలోని కౌటాల, సిర్పూర్ మండల కేంద్రాలలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు వాను పటేల్, సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్చార్జి ఎల్ములే మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మిథున్ కవిరాజ్, సత్తయ్య, భీమన్న, బందురావు, తిరుపతి గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**జమ్మికుంట,అక్టోబర్ 8 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్టెతస్కోప్ పట్టి నాడీ చూడాల్సిన వైద్యులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడిన తీరు పలువురిని ఆకట్టుకుంది. లయబద్ధంగా కోలాటం ఆడుతూ, పాటలు పాడుతూ, ఎంతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద వేడుక బతుకమ్మ పండుగ అని, ఇది భూమండలంలోనే ఒక తెలంగాణలోనే ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుక అని దవఖాన సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ సుధాకర్ రావు, ఏవో నారాయణరెడ్డి, హాస్పిటల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు సమర్థవంతంగా నియంత్రణ

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీయోద్దీన్

**జగిత్యాల, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**



జిల్లాలో సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించినట్లు జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీయోద్దీన్ వెల్లడించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సమీయోద్దీన్ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి పై జిల్లా కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం జరింది. జన ఆరోగ్య సమితి ద్వారా ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు వార్షికంగా నిధుల కేటాయింపు జరిగిందన్నారు. వీటి వినియోగానికి అనుసరించాల్సిన విది విధానాల గూర్చి వైద్యాధికారులు, సీనియర్ సహాయకులకు, ఎం.ఎల్.హెచ్. పి, లకు శిక్షణ ఇచ్చారు.సీజనల్ వ్యాధులను అరికట్టడంలో అనుసరించిన విధానాలు, అనుబంధ శాఖల సహకారం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వల్ల సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.యం.హెచ్. ఓ. డా. శ్రీనివాస్ మాట్లాడుతూ డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయడంలో జిల్లా రాష్ట్రంలో అత్యధికంగా చేసి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన, డాక్టర్ జైపాల్ రెడ్డి, వైద్య అధికారులు సీనియర్ అసిస్టెంట్లు ఎమ్ ఎల్ హెచ్ పి లు , డిపిఓ ఎన్ హెచ్ ఎం రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో బతుకమ్మ వేడుకలు

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం న్యూస్) :**




టి జి ఎస్ ఆర్ టి సి వనపర్తి డిపో ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు డిపోలో ఘనంగా నిర్వహించారు డిపో మహిళా సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొని బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా డిపో మేనేజర్ వేణుగోపాలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పూల పండుగని' పూలను దేవతగా పూజించి పండుగనే "బ్రతుకమ్మ పండుగని 'చెప్పారు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయానికి ప్రతిక బతుకమ్మ పండుగ తెలంగాణ ఏర్పడిన తర్వాత మన రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాము .బతుకమ్మ దేవతను వనపర్తి డిపో సిబ్బంది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెలగాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు.అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ దేవేందర్ ' ట్రాఫిక్ ఇంచార్జ్ బాల్ రెడ్డి టీ ఐ శ్రీ కృష్ణ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పన సమర్థవంతంగా నిర్వహించాలి

- **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**







**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 8 (నినాదం న్యూస్ ):**
పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి కార్యచరణ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16వ తేదీన మొదటి రిపబ్లికేషన్, 25వ తేదీన 2వ రిపబ్లికేషన్ చేయడం జరుగుతుందని, నవంబర్ 6వ తేదీన నమోదు చేసుకునేందుకు ఆఖరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 20వ తేదీన నమోదు అయిన దరఖాస్తులను పరిశీలించి ముసాయిదా జాబితా సిద్ధం చేసి 23న ప్రచురించడం జరుగుతుందని, 23 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి సంబంధిత పత్రాలను పరిశీలించి 30వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాలకు జరుగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. వివరాల కొరకు, దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో / తహశిల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. అర్హత గల వారు పట్టభద్రుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-18, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి. కొరకు ఫారం-19 ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల శిక్షకుడిగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, పట్టభద్రుల శిక్షకుడిగా హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి లను నియమించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయుల నుండి ఓటరు నమోదు కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, కార్యచరణ ప్రకారం దరఖాస్తులను పరిశీలించి జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను అన్ని తహసిల్దార్, రాజస్వ మండల అధికారి కార్యాలయాలు, కలెక్టరేట్ లో స్వీకరించడం కొరకు ప్రత్యేక సేకరణ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి జాబితాలో పేరు నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, ఓటరు నమోదు కొరకు దరఖాస్తుల స్వీకరణ పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో భవానీ మాలా దారుడి రక్తదానం

**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ జిల్లా కేంద్రం లో అపోలో రీచ్ హాస్పటల్ లో కరీంనగర్ కి చెందిన వీరేశం అనే పేషెంట్ కు అత్యవసర పరిస్థితుల్లో బి ప్లస్ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్స్ సూచించారు.ఈ విషయం పేషెంట్ బంధువులు డోనార్స్ కోసం ప్రయత్నాలు చేస్తూ కార్ఫొరబ్లడ్ ఫౌండేషన్ దృష్టికి తీసుకు వెళ్లడం తో ఒక్క ఫోన్ కాల్ తో వెంటనే స్పందించిన నార్ల నవీన్ కుమార్ ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో భవానీ మాలలో ఉండగా వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా 30వ సారి రక్తదానం చేసిన నార్ల నవీన్ కుమార్ కార్ఫొరబ్లడ్ ఫౌండేషన్ నిర్వాహకులు చింతల సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ,రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుంది కానీ, రక్తం అందక పోయిన ప్రాణం తిరిగి రాదు. మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణం రక్షించబడుతుంది యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని



తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్ఫొరబ్లడ్, ఫౌండర్ చింతల సంపత్, నవీన్ కుమార్ పాత శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

## చివరి దశలోని పనులు త్వరగా పూర్తి చేయాలి







- **రామగుండంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-08( నినాదం న్యూస్):**
రామగుండంలో చివరి దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. రామగుండంలోని 3వ డివిజన్ జంగాలపల్లి లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండంలో 670 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టగా, 570 ఇళ్ళు పూర్తి చేసి పెయింటింగ్ వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 56 ఇళ్లు ప్లాస్టింగ్ దశలో, 34 గోడల దశలో ఉన్నాయని తెలిపారు. చివరిదశ పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధం చేయాలన్నారు. పాల పురోగతికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం రామగుండంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్దరణ కింద మంజూరు చేసిన పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

**గ్రామాభివృద్ధి ప్రణాళికలు అమలుకు చర్యలు**

గ్రామాభివృద్ధి ప్రణాళికలు అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఈటిసి హసన్పర్తి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై శిక్షణ ఇచ్చారన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామాభివృద్ధి కృషి చేయాలన్నారు. దీనికి అనుగుణంగా పనులను గుర్తించాలన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించి ఆమోదం పొందాలన్నారు. ఈ గ్రామ పంచాయతీ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పురోగతిపై ప్రతి నెల రివ్యూ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈ.టి.సి కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, డీఎల్పిఓలు ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి

**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం న్యూస్) :**
వనపర్తి జిల్లా సరిహద్దుల్లోని పెబ్బేరు మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని రంగాపురం శివారులో కృష్ణానది ప్రక్కన ఒక గోదాంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీస్ లకు నమ్మదగిన సమచారం మేరకు దాడి చేసి అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు హైదరాబాద్ అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ సి, సి,ఎస్, సీఐ రవిపాల్, పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, సిబ్బంది, వనపర్తి పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరం పై దాడి నిర్వహించి 15 మందిని అరెస్టు చేసి 6,35,600/- రూపాయాల నగదు, 4 కార్లు, 4 బైక్ లు 15 మొబైల్స్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## వనపర్తిలో ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం ప్రారంభం









**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (నినాదం న్యూస్) :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో షాపును సినీ నటుడు సుమన్ పాల్గొని ప్రారంభించారు అనంతరం నూతన షాపు ప్రారంభ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న షో రూమ్ లో 11వ బ్రాంచ్ వనపర్తి లో నిర్వహించడం ఈ ప్రాంతానికి ఎంతో నాణ్యమైన కాటన్ దుస్తులు ప్రజలకు అందుబాటులో తీసుకురావడం చాలా సంతోషాన్నిస్తుందని ఈ సందర్భంగా ప్రేక్షకులతో సుమన్ సందడి చేశారు అలాగే సరసమైన ధరలకు అతి తక్కువ రేట్లతో ప్రజలకు అందుబాటులో వెలుస్తున్న షో రూమ్ లో ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయాలని సూచించారు అనంతరం షాపు నిర్వాహకులు సూరారెడ్డి సినీ నటుడు సుమన్ను శాలువాతో సత్కరించారు షాపు ప్రారంభోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ ఏఐసీసీ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి ఓబీసీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవి మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ లక్కాకుల సతీష్ రామ్ రెడ్డి రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి రాచాల యుగంధర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## మహాశక్తి ఆలయంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- **6వ రోజు కాత్యాయని దేవి శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారి దర్శనం**
- **నాణేలు, తామర పువ్వులతో అమ్మవారి అలంకరణ**
- **అమ్మవార్లను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి**

**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**



కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మంగళవారం 6వ రోజు కాత్యాయని శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లను ప్రత్యేకంగా నాణేలు, తామర పువ్వులతో అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అమ్మవారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లకు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు.మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బిజిబిజీగా గడిపారు. మొదట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాలు ముగిసిన వెంటనే సమస్యల గురించి ఏకరువు పెట్టుకోవడానికి వచ్చిన ప్రజలను కలిసి పరిష్కారం కోసం తనవంతు సహాయం చేశారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు.అనంతరం భవానీ భక్తులతో కలిసి బిక్ష చేశారు.శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అమ్మవారి దర్శనం కోసం ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.కాసేపట్లో ఆలయ ప్రాంగణంలో దాండియా ప్రారంభం కానుంది. దాండియా కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. బీజేపీకి చెందిన పలువురు రాష్ట్ర నాయకులతోపాటు ఇతర ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు దాండియాకు హాజరుకానున్నారు.

## కుట్టు మిషన్ల పేరిట డబ్బులు దోచుకున్న సంస్థ



**బెల్లంపల్లి అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
కుట్టు మిషన్ల పేరిట బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలంలో మదర్ ప్రతిభ ఫౌండేషన్ పేరుతో 7లక్షల రూపాయల ఘరానా మోసం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు.మంగళవారం వారు మాట్లాడుతు ఎన్జీవో సంస్థ కుట్టు మిషన్లు ఇస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేసి చేతులెత్తేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి దాదాపుగా 7లక్షలు టోకరా కొట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మదర్ ప్రతిభ ఫౌండేషన్ పేరుతో ఎన్జీవో ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు,ఎంబ్రాయిడింగ్ నేర్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్ద 5వేలు తీసుకున్నారని,అందరిని నమ్మించడం కోసం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కుష్ణపల్లి గ్రామంలో 8కుట్టు మిషన్లు పంపిణీ చేశారు,కానీ అవి నాసిరకంగా ఉన్నాయని మహిళలు తెలిపారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసిన ఫోటోలు మండల కేంద్రంలో అందరికీ చూపిస్తు,శిక్షణ మధ్యలోనే అందరికీ సర్టిఫికెట్ లు ఇస్తు నమ్మించి డబ్బులు వసూలు చేసి పైకం జమయ్యాక చేతులు ఎత్తేశారని,తాము మోసపోయామని తెలుసుకున్న మహిళలు నెన్నెల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.దాదాపుగా మండల కేంద్రంలో అందరి వద్ద నుండి సుమారు 7లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్లు వారు పేర్కొన్నారు.సంబంధిత సంస్థపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పలువురు మహిళలు కోరారు.

## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్
## సిడి ఆవిష్కరించిన ఎసిపి శ్రీనివాస్ జి



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ చేతుల మీదుగా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డ లారా దేశాన్ని కాపాడే పౌరులారా " అనే పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎసిపి శ్రీనివాస్ జి అభినందించారు, భవిష్యత్తులో సమాజ చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవీన్ పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా
## పైడిపల్లి చంద్రమోహన్



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్ పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఓదెల మండలం గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పైడిపల్లి చంద్రమోహన్ ను పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ గండు కృష్ణమూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్ష పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్టియు పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రమోహన్ ఒక ప్రకటన తెలిపారు.

## పల్లె దవాఖానాతో ప్రజలకు మెరుగైన వైద్యం
### -ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**
పల్లె దవాఖానతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖాన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మి,మాజీ సర్పంచ్ జయ రాజలింగం, రౌతు గంగాధర్, డి ఈ మిలింద్, యం పి ఓ వాసవి,మాజీ ఏ యం సి ఛైర్మెన్ దామోదర్ రావు, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, బోనగిరి నారాయణ, వజ్రమ్మ, గడ్డం నారాయణ రెడ్డి, గోడిసెల గంగాధర్, మూలసపు మహేశ్, శేఖర్, సద్దాం, రవి, యోహాన్, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు కంటి పరీక్షలు



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల వైద్యాధికారిణి డాక్టర్ చందన ఆధ్వర్యంలో జమ్మికుంట ఏరియా హాస్పిటల్ లో నిర్వహించడం జరిగినది. ఈ కంటి పరీక్షల వైద్య శిబిరమునకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథి గా హాజరైనారు. ఈ క్యాంప్ ను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని, ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేహించుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ ప్రత్యేక కంటి పరీక్షల క్యాంప్ లో 34 మంది కార్మికులకు పరీక్షలు చేయడం జరిగినది. ఇందులో కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాట రాక్ట్ మరియు కంటి పొరల సమస్యలు ఉన్న 5 గురికి కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు , 26 వ వార్డ్ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్ జమ్మికుంట ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ చందన, పారామెడికల్ ఒప్తాల్మిక్ ఆఫీసర్ జలెందర్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ మహేష్, నరేందర్, రాధ ఆశాకార్యకర్తలు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు
### -మార్కెట్ కార్యదర్శి మల్లేశం

**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు ఈనెల 10 నుండి 13 వరకు నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం దుర్గాష్టమి పండుగ, శుక్రవారం మహా ర్ణవమి పండగ, శని వారము విజయదశమి, ఆదివారం వారాంతపు సెలవు దినం సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. తిరిగి ఈనెల 14 సోమవారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని కాబట్టి రైతు సోదరులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**





**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (నినాదం న్యూస్) :**
బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా కేంద్రంలోనీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని సందర్శించారు. సఖి కేంద్రంలో సౌకర్యాలు, సమస్యలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు సఖి కేంద్రంలో మొత్తం ఎన్ని కేసులు నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, సిబ్బంది స్పందిస్తూ 1980 నమోదు కాగా, వాటిలో 1860 పరిష్కారం అయినట్లు తెలిపారు. 120 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ముగ్గురు ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అన్ని మతాలకు సంబందించిన పెళ్లిళ్లు జరిపించే పెద్దలతో సమావేశం యేర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను జరిపించడం చట్టరీత్యా నేరమని వారికి తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారం ముందస్తుగా తెలుసుకొని, బాధితులను రక్షించి సఖి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వరకట్నం, గృహ హింస వేధింపుల గురించి వచ్చే ఫిర్యాదుల విషయంలో బాధ్యులకు కౌన్సిలింగ్ చేయాలని సమస్య పరిష్కారం కాని పక్షంలో పోలీసు స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం కాని కేసుల్ని త్వరగా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్న సైన్స్ కిట్లను తిలకించి వాటి సమాచారాన్ని తెలుసుకున్నారు.బాల్య వివాహాలపై ఫిర్యాదులకు 1098 టోల్ ఫ్రీని వినియోగించుకోవాలి. బాల్య వివాహాలు, లేదా బాలలకు సంబంధించిన ఇతర సమస్యలపై ఫిర్యాదులకు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 పై అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు దృష్టికి వచ్చిన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు గృహ హింసకు సంబంధించి 181 టోల్ ఫ్రీ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ ఆర్.డి.ఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, డిసిపీవో రాంబాబు, తహశీల్దార్ రమేష్ రెడ్డి, సీఏ కవిత, సిబ్బంధి పాల్గొన్నారు.

# రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయండి

- **సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్**



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
హుజరాబాద్ నియోజకవర్గం లోని దళిత కుటుంబాలకు రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించినట్లు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గం లోని దళిత కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున నిధులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించారని వారు గుర్తు చేశారు. కొంతమంది లబ్ధిదారులకు మాత్రమే 10 లక్షల రూపాయలు మొత్తం నిధులు మంజూరు అయ్యాయని మిగతా కొంతమంది దళిత కుటుంబాలకు కేవలం ఐదు లక్షల రూపాయలు మాత్రమే వారికి ఇవ్వడం జరిగిందని రెండో విడత దళిత బంధువు రాని దళిత కుటుంబాలు ఎన్ని పోరాటాలు చేసినా ఎంతమంది అధికారులను కలిసిన ఎవరు స్పందించడం లేదని వారు గుర్తు చేశారు. మిగతా ఐదు లక్షల రూపాయలు కేటాయించవలసిందిగా దళిత కుటుంబాలు కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన వారికి న్యాయం జరిగే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కుటుంబాలు 5 లక్షల రూపాయలతో అనేక వ్యాపారలు కొనసాగిస్తున్నారని వాటి మూలంగా ఎక్కువ మొత్తంలో ఆదాయం రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం దళిత బంధు కుటుంబాలు రెండవ విడత నిధులను విడుదల చేయవలసిందిగా అనేకసార్లు రాస్తారోక అనేక కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండోవ విడత దళిత బందును వెంటనే విడుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరుగుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ మాజీ జెడ్పిటిసి రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు కృషి



**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**
తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదు పై వారికీ పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతు కృషి చేస్తానని ఈ అంశము ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని ప్రతిపాదిత చట్టం త్వరలో వాస్తవరూపం దాల్చుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.అదే విధంగా యువ న్యాయవాదులకు 5వేల రూ గౌరవ వేతనం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.. చాలా చోట్ల కోర్టులు అద్దె భవనాల్లో కొనసాగుతుందని కనీస మౌలిక సదుపాయాలు లేక న్యాయవాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పక్క భవనం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం




**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**
విపరీతంగా పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, పెరిగిన నిత్యవసర ధరలు వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై అధికంగా టాక్సీలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగాయన్నారు. నరేంద్ర మోడీ దేశం కోసం,ధర్మం కోసం అంటూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటున్నారని,నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేశారని అన్నారు. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతాయన్నారు. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒకే దేశం ఒకే ఎన్నిక భావనను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అన్నారు. పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమైక్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయన్నారు రాష్ట్రాల శాసనసభకు ఐదేళ్ల కాలపరిమితి కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుంది అన్నారు. రాష్ట్రాల హక్కులను నులిపేసే జమిలీ ఎన్నికలను తిరస్కరించాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్,సుంకరి సంపత్, ఎడ్ల రమేష్,నరేష్ పటేల్, జిల్లా నాయకులు జి.తిరుపతి, తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్,కాంపల్లి అరవింద్, రాయికంటి శ్రీనివాస్,గుండేటి వాసుదేవ్,గాజుల కనకరాజు, వినయ్ కుమార్,రోహిత్, జగదీష్,మల్లారెడ్డి, సత్యనారాయణ చారి,బోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ రవీందర్ సింగ్ గారికి పట్టం కట్టండి

- **శాతవాహన జె.ఏ. సీ,చైర్మన్ చెన్నమల్ల చైతన్య**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 08(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో మంగళవారం రోజున నిర్వహించినటువంటి పాత్రికేయుల సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ జె.ఏ.సీ, చైర్మన్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలోపట్టా భద్రులు ఓటర్ నమోదు చేసుకోవాలని పట్టభద్రులకు వారు పిలుపునిచ్చారు(ఆదిలాబాద్,కరీంనగర్, మెదక్, నిజామాబాద్) జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకోవాలని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతులైన పట్టభద్రులు.. ప్రజల కోసం, విద్యార్థి, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన పోరాట యోధుడు సర్దార్ రవీందర్ సింగ్ గారికి మద్దతు తెలిపే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆసిఫాబాద్ గడ్డా పోరాటాల అడ్డ అని ఈ ప్రాంతంలో ఉన్న వారందరూ కూడా చైతన్యవంతులైన యువకులే కాబట్టి అడ్డదారుల్లో అక్రమ డబ్బు సంపాదించి ఓటర్లను ప్రలోభ పెట్టే వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం సమాజానికి మంచిది కాదని అన్నారు. రేపటి భవిష్యత్తును నిర్మించే పట్టభద్రులు వివేకంతో ఆలోచించి, ఎలాంటి ప్రలోభాలకు తలగకుండా ప్రజల కోసం, విద్యార్థి, నిరుద్యోగుల కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకొని చట్టసభల్లోకి పంపాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఇంతకు ముందు ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లు కూడా తప్పకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని వివిధ కళాశాలల నుంచి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో సూర రామ్ యాదవ్, నైతం మహేష్, బోడకుంట రమేష్, కన్నం గణేష్ తదితరులు పాల్గొన్నారు

## శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానం

- **30 ఏళ్లుగా అమ్మవారి సేవలో ఠాగూర్ కుటుంబం**
- **రవి ఠాగూర్ ఆశయాలను కొనసాగిస్తాం**
- **సమాజ సేవలో రాజేష్, రాకేష్ ఠాగూర్‌లు**



**జమ్మికుంట, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత 30 సంవత్సరాల నుండి బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ రవి ఠాగూర్ తర్వాత తన కుమారులు రాజేష్ ఠాగూర్ రాకేష్ ఠాగూర్ అమ్మవారి ప్రత్యేక పూజలు చేస్తూ తండ్రి బాటలో పయనిస్తున్నారు.శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డు గణేష్ నగర్ లో రవి ఠాగూర్ కుమారులు, రాజేష్ ఠాగూర్, రాకేష్ ఠాగూర్ వీరి ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలు నుండి మహారాష్ట్రలోని నాగపూర్ నుండి దుర్గామాత అమ్మవారిని తీసుకువచ్చి తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం భవాని మాల వేసిన భక్తులతో అమ్మవారికి పూజలు నిర్వహించినారు, అనంతరము మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో రమేష్ బాబు, మున్సిపాలిటీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేష్, వార్డ్ కౌన్సిలర్ సాయిని రమ కుమారుడు రవి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాగూర్, బిజెపి పట్టణ కార్యదర్శి రాకేష్ ఠాగూర్, కార్యదర్శి మోడం రాజు, నాంపల్లి అనిల్, ఎండి రాజ్, విజయేందర్, నాగపురి విజయ్, ఎండి ఫర్ మొహమ్మద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి అమ్మవారి దయ ఎల్లవేళలా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు కలగాలని, అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని వచ్చిన భక్తులు కోరినారు

## కరెన్సీతో అమ్మవారి అలంకరణ



**కాగజ్ నగర్ అక్టోబర్ 8 (నినాదం న్యూస్ ):**
కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో మంగళవారం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కరెన్సీ తో ప్రత్యేకంగా అలంకరించారు. రూపాయలు 55,55,555 కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

## అన్న ప్రసాద వితరణ ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, అక్టోబర్ 8(నినాదం న్యూస్):**
నగరంలోని భగత్ నగర్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మంటపం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అదేవిధంగా సంతోష్ నగర్ లోని శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఎమ్మెల్యే గంగులను ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల అన్న ప్రసాదాన్ని భక్తులతో కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర మేయర్ వై సునీల్ రావు, నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, 56వ డివిజన్ కార్పొరేటర్, వంగపల్లి రాజేందర్ రావు, ఆయా మంటపాల నిర్వాహకులు, భక్తులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యూరిక్ యాసిడ్‌తో ఇబ్బంది పడుతున్నారా?

### ఈ మూలికలతో చేసిన టీ తాగితే చిటికెలో ఉపశమనం



హై బ్లడ్ యూరిక్ యాసిడ్ లెవెల్స్ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో టాక్సిన్స్ స్థాయి కూడా పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ శరీరంలోని ప్యూరిన్స్ అనే పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. రక్తంలో అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలు ఉంటే అనతి కాలంలోనే మూత్రపిండాల సమస్యలను కలిగిస్తాయి. వాటి పనితీరును దెబ్బతీస్తుంది. కిడ్నీలో యూరిక్ యాసిడ్ చేరితే అవి సరిగ్గా పని చేయవు. చేతులు, కాళ్ల వాపులు, కాళ్ల నొప్పులు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి యూరిక్ యాసిడ్ స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి, గౌట్ సమస్యను నివారించడానికి సరైన ఆహార నియమాలు అనుసరించాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పసుపులో కర్క్యుమిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇన్ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో పసుపు ఉపయోగపడుతుంది. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇది కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యూరిక్ యాసిడ్ రోగులు ప్రతిరోజూ ఉదయం కొద్దిగా పసుపు, చెరకు బెల్లం తింటే మంచిది. యూరిక్ యాసిడ్ నివారించడంలో అల్లం కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో అధికమే. ప్రతిరోజూ కనీసం రెండు కప్పుల అల్లం టీ తాగాలి. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంతోపాటు నొప్పిని కూడా తగ్గిస్తుంది. ధనియాలు కూడా యూరిక్ యాసిడ్ నిరోధించడానికి చాలా బాగా పనిచేస్తాయి. కాబట్టి ధనియాలు ఉడికించి తయారు చేసిన టీ తీసుకుంటే ఈ సమస్య తగ్గుముఖం పడుతుంది. ఈ గింజలు నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగినా ప్రయోజనం ఉంటుంది.



# డైట్ సోడాలతో ఆరోగ్యానికి ముప్పు

డైట్ సోడా తాగడం వల్ల స్ట్రోక్ రిస్క్ మూడు రెట్లు పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. డైట్ సోడాలో కేలరీలు లేదా చక్కెర ఉండదనే ప్రచారం అవాస్తవం అంటున్నారు. వాస్తవానికి ఇదొక కార్బొనేటేడ్ సిరప్ అంటున్నారు. కృత్రిమంగా, మిస్టరీ ఇన్‌గ్రీడెంట్స్ తో తయారు చేసిందని నిపుణులు అంటున్నారు. క్యాలరీల వినియోగాన్ని నియంత్రించే శరీర సహజ సామర్థ్యాన్ని కృత్రిమ స్వీటెనర్లు దెబ్బతీస్తాయి. ప్రేవుల్లో బ్యాక్టీరియను మార్చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని ఏమార్చేస్తాయి. డైట్ సోడాలో ఉండే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లతో ఆకలి పెరిగి తీపి పదార్థాలను అధికంగా తీసుకునేలా ప్రేరేపిస్తాయి. దీంతో శరీర బరువు పెరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. డైట్ సోడాలకు ప్రత్యామ్నాయంగా మంచినీరు, హెర్బల్ టీలు, సహజమైన ఫ్లేవర్డ్ వాటర్ తీసుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరోవైపు డైట్ సోడాలతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు పొంచి ఉందని పరిశో ధకులు హెచ్చరిస్తున్నారు. రోజుకు ఒక్క డైట్ డ్రింక్ తాగడం వల్ల ప్రాణాంతక స్ట్రోక్ వచ్చే అవకాశాలు మూడు రెట్లు పెరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు డిమెన్షియా ముప్పు కూడా ఉన్నట్లు వెల్లడిం చారు. అయితే దీనిపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. డైట్ సోడాలు ఎక్కువగా తీసుకునే వారిలో ఊబకాయం, మధుమేహ ముప్పు, హృద్రోగ ముప్పు పెరిగే అవకాశం ఉందంటున్నారు. అంతేకాదు.. కిడ్నీ దెబ్బతినే అవకాశం కూడా పొంచివుందని చెప్పారు. ఎముకల బలహీనం, దంత సమస్యలు, జీర్ణ సమస్యలు కూడా వెంటాడే ప్రమాదం ఉంది.



# టొమాటో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

**సాధారణంగా అన్ని ఇళ్లలోని వంట గదుల్లో ఉపయోగించే కూరగాయలలో టొమాటో ఒకటి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, విటమిన్-కె పుష్కలంగా ఉంటాయి. టొమాటో అన్ని రకాల వంటలకు ప్రత్యేక రుచిని అందించడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉండే వివిధ పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటుకు గురయ్యే వారు కూడా ఎలాంటి భయం లేకుండా ఈ కూరగాయలను తీసుకోవచ్చు. టొమాటోలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు పెరగదు. ఈ కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను గురించి ఇక్కడ తెలుసుకోండి..**

**చర్మానికి మేలు చేసే టమాట...**

మనం రోజూ తీసుకునే ఆహారంలో టమోటా చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. టమోటాలు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇంతులో తక్కువ క్యాలరీలు, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీర ఆరోగ్యానికి ఇది మంచి ఆహారం అని నిపుణులు చెబుతున్నారు. టమాటాలను రెగ్యులర్‌గా తింటే వాటిలోని పీచు పదార్థం ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. తద్వారా ఆరోగ్యానికి హాని కలిగించే చిరుతిళ్లు తినడానికి అవకాశం ఉండదు.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది...**

టమాటాలో లైకోపీన్, పొటాషియం, విటమిన్ సి బిపిని నియంత్రించడంలో ఉంచుతుంది. ధమనుల పనితీరును మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడతాయి. ఇందులోని లైకోపీన్ కొన్ని రకాల క్యాన్సర్‌లను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. టమాటాలో బీటా కెరోటిన్ కూడా ఉంటుంది. ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది. అలాగే టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. టమాటా చర్మాన్ని రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది. టమోటాలలోని పోషకాలు 'ఫ్రీ రాడికల్స్' తటస్థీకరించడం ద్వారా, సెల్యులార్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆరోగ్యానికి మంచిది కదా అని మరీ ఎక్కువగా తీసుకోకుండా తటస్థంగా తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



## అరటిపువ్వు వడ

**కావలసిన పదార్థాలు**

అరటి పువ్వు: ఒక కప్పు, శనగపప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంటపాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం.



# అవని

## ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని ఎక్కువగా పెంచుతుంది?

ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయం ఉన్నవారి సంఖ్య వేగంగా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇది వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి వస్తుంది. కోవిడ్ మహమ్మారి నుండి ఈ తీవ్రమైన వ్యాధి పిల్లలను చాలా ప్రభావితం చేసింది. అందువల్ల పిల్లలు, యువత దీని నుండి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది. ఊబకాయం కారణంగా మానవ రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అదే సమయంలో అవయవ వైఫల్యం సమస్య కూడా పెరుగుతుంది. మనం ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని పెంచుతుందో తెలుసుకుందాం.

**ఊబకాయం అంటే ఏమిటి?...**



స్థూలకాయం సాధారణంగా శరీరంలో చాలా కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. పెద్దవారిలో ఊబకాయానికి 30 లేదా అంతకంటే ఎక్కువ సాధారణ ప్రమాణం. ఊబకాయం తీవ్రమైన వైద్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది. చికిత్సలో మీ ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, మానసిక ఆరోగ్య మార్పులు ఉంటాయి. కొవ్వు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ లాంటి క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ఊబకాయానికి అతి పెద్ద కారణం

**1. ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం...** బాల్యంలో ఊబకాయం అనేక వ్యాధులకు కారణమవుతుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భారతీయ పిల్లల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారు ఎక్కువ ప్యాక్ చేసిన ఆహారాన్ని ఉపయోగిస్తారు. ఇలాంటి ఆహారం వల్ల లావుగా మారి వివిధ రకాల సమస్యలు వెంటాడుతాయి. పాశ్చాత్య దేశాల కంటే భారతదేశంలో పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో చక్కెర ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది పిల్లలలో స్థూలకాయానికి ప్రధాన కారణంగా మారుతోంది.

**2. జంక్ ఫుడ్స్...** ఈరోజుల్లో బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు జంక్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినిపిస్తున్నారని, దీంతో సమతుల ఆహారం తీసుకోలేక, పౌష్టికాహారం అందక వారిలో స్థూలకాయం పెరిగిపోతుందన్నారు. పిల్లల్లో స్థూలకాయం పెరగడం వల్ల వారి మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

ఊబకాయం నుండి పిల్లలను రక్షించాలంటే..

- ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్స్ తినడం మానుకోండి
- మీ ఆహారంలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌లను అందించండి.
- పచ్చి కూరగాయలు, తాజా పండ్లను తినిపించండి.
- పిల్లలకు ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినిపించండి.
- రోజులో వీలైనంత ఎక్కువ నీరు తాగడానికి ప్రోత్సహించండి

బాల్యంలో స్థూలకాయం చాలా రోగాలను కలిగిస్తుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఊబకాయం వల్ల పిల్లల్లో డిప్రెషన్ కూడా పెరుగుతుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# మార్కెట్

## మరిన్ని చిక్కుల్లో ఓలా ఎలక్ట్రిక్..



విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మరిన్ని చిక్కులు ఎదుర్కోబోతున్నట్లు తెలుస్తోంది. వాహనదారుల ఫిర్యాదులకు సంబంధించి సంస్థ కార్యకలాపాలు, సేవలపై రవాణా శాఖ స్వయంగా విచారణకు ఆదేశించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వారంలోనే ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడంతో పాటు ఓలా ఎలక్ట్రిక్ నుంచి కూడా సమగ్ర నివేదిక కోరే అవకాశం కూడా ఉందని సంబంధిత వర్గాలు ఓ ఆంగ్ల మీడియాకు తెలిపాయి. ఇప్పటికే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నుంచి ఓలా ఎలక్ట్రిక్‌కు నోటీసులు అందిన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలపై సీసీపీఏ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై 15 రోజులుగా వివరణ ఇవ్వాలని సూచించింది. దీనిపై స్పందించిన ఓలా.. తమ ఆర్థిక వ్యవహారాలపై గానీ, తమ రోజువారీ కార్యకలాపాలపై గానీ దీని ప్రభావం ఉండబోదని పేర్కొంది. మరోవైపు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం వేళ సీసీపీఏ నోటీసులు జారీ చేయడం గమనార్హం. మరోవైపు 'సోషల్ వార్' మూలంగా కంపెనీ షేర్లు సోమవారం క్షీణించాయి. మంగళవారం ఉదయం నష్టాల్లోకి వెళ్లినప్పటికీ తర్వాత కోలుకుని లాభాల్లో ముగిశాయి.

## గూగుల్ 'వెరిఫైడ్ బ్యాడ్జ్'.. ఇక ఫేక్ వెబ్‌సైట్లకు చెక్!




ప్రముఖ సెర్చ్ ఇంజిన్ 'గూగుల్'లో జనాలు ఏ అంశం గురించి సెర్చ్ చేసినా.. కొన్నిసార్లు దాని తాలూకా నకిలీ ఖాతాలు దర్శనమిస్తుంటాయి. చాలా మంది నకిలీ ఖాతాలనే వినియోగిస్తుండడంతో.. హ్యాకర్లు రెచ్చిపోతున్నారు. దాంతో బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఫేక్ వెబ్‌సైట్లకు చెక్ పెట్టేందుకు గూగుల్ రంగంలోకి దిగింది. సెర్చ్ రిజల్ట్స్‌లో కనిపించే ఫలితాలకు 'వెరిఫైడ్ బ్యాడ్జ్' అందించేందుకు సిద్ధమైంది. కంపెనీలకు సంబంధించిన అధికారిక ఖాతాలను గుర్తించేందుకు కొత్త ఫీచర్ తీసుకొచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నామని, ప్రస్తుతం గూగుల్‌లోని వెబ్‌సైట్ల పక్కనే చెక్ మార్క్‌లను చూపించేలా పరీక్షలు నిర్వహిస్తున్నాం అని గూగుల్ అధికారులు తెలిపారు. గూగుల్ సెర్చ్ ఫలితాల్లో మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా, ఎపిక్ గేమ్స్, యాపిల్ కంపెనీల అధికారిక సైట్ లింక్ పక్కన బ్లూ వెరిఫైడ్ బ్యాడ్జ్ కనిపిస్తోందని 'ధ వెర్జ్' ధృవీకరించింది. అయితే టెస్టింగ్ దశలో కొందరు యూజర్లకు మాత్రమే ఈ ఫీచర్ అందుబాటులో ఉంటుందట. ప్రస్తుతానికి పరిమిత సంఖ్య ఖాతాలతో ఈ ఫీచర్‌ను గూగుల్ పరీక్షిస్తోంది. వెరిఫైడ్ బ్యాడ్జ్‌లతో ప్రయోగాలు చేయడం గూగుల్‌కు ఇదే మొదటిసారి కాదు. మెసేజ్ ఐడెంటిఫికేషన్ కోసం బ్రాండ్ ఇండికేటర్స్‌పై రూపొందించబడిన ఇదే విధమైన ఫీచర్‌ను 'జీమెయిల్'కు ఆపాదించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో అధికారుల ఖాతాను గుర్తించేందుకు వెరిఫైడ్ బ్యాడ్జ్‌లు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇకపై ఇకపై అలాంటి సదుపాయమే గూగుల్ సెర్చ్ రిజల్ట్స్‌లోనూ కనిపించనుంది.

## హీరో మోటోకార్ప్‌కు షాకిచ్చిన హెూండా!




పండుగ సీజన్ వేళ ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'హీరో మోటోకార్ప్'కు మరో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా' షాక్ ఇచ్చింది. సెప్టెంబర్ నెలలో నమోదైన రిటైల్ విక్రయాల్లో హీరోను హెూండా దాటేసింది. దేశంలోనే అత్యధిక ద్విచక్ర వాహనాలు విక్రయించిన కంపెనీగా హెూండా అగ్రస్థానంలో ఉంది. గత నెల రిటైల్ సేల్స్‌కు సంబంధించిన గణాంకాలను ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ వెల్లడించింది. సెప్టెంబర్‌లో హెూండా 62,537 యూనిట్ల విక్రయాలతో 27.73 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు హీరో 22.54 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచింది. ఈ రెండు కంపెనీలు తమ నెలవారీ రిటైల్ విక్రయాలు తగ్గడం విశేషం. టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో, సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా టాప్-5లో నిలిచాయి. ఈ ఐదు సంస్థలు కలిపి 86.57 మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. అయితే హెూల్‌సేల్ విక్రయాల పరంగా హీరో మోటోకార్ప్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2.96 లక్షల యూనిట్లను హీరో హెూల్ సేల్‌గా విక్రయించింది. హెూల్‌సేల్ విక్రయాలు ఈ సంవత్సరానికి 18.75 శాతం పెరిగింది. హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా 2.92 లక్షల యూనిట్లతో రెండో స్థానంలో ఉంది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

### ఆరు రోజుల తర్వాత నష్టాలకు బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు చివరకు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆరు రోజుల నష్టాలను అధిగమించి వృద్ధిని నమోదు చేశాయి. ఇవాళ ఉదయం హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మార్కెట్లు ప్రారంభంలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు హర్యానా ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో మార్కెట్లో లాభాల్లో పయనించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 80,826.56 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,763.28 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 584.81 పాయింట్ల లాభంతో 81,634.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 217.40 పెరిగి.. 25,013.15 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,884 షేర్లు పురోగమించగా.. 895 షేర్లు పతమయ్యాయి. నిఫ్టీలో ట్రెంట్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎంఅండ్‌ఎం టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, జెడబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. మెటల్ మినహా అన్ని రంగాల సూచీలు ఆటో, బ్యాంక్, హెల్త్‌కేర్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, పవర్, టెలికాం, మీడియా ఒకశాతం నుంచి రెండుశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 2శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.5 శాతం పెరిగింది.

## ఓపెన్‌ఏఐ నుంచి కీలక ఉద్యోగుల వలసలు..




చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐలో కీలక పదవుల్లో ఉన్న ఉద్యోగులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. మొన్నటి వరకు కంపెనీ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన మిరా మురాటి రాజీనామా చేయగా.. తాజాగా ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వర్తిస్తున్న టిమ్ బ్రూక్స్ తన పదవినుంచి వైదొలిగారు. ఓపెన్‌ఏఐ నుంచి నిష్క్రమించి గూగుల్ డీప్‌మైండ్‌లో చేరారు. ఓపెన్‌ఏఐ నుంచి వైదొలగుతున్నట్లు టిమ్ బ్రూక్స్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. వీడియో జనరేషన్ సంబంధిత విభాగాల్లో పనిచేసేందుకు గూగుల్ డీప్‌మైండ్‌లో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. గూగుల్‌లో పనిచేసేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు వివరించారు. "సోరాను తీసుకురావడం కోసం ఓపెన్‌ఏఐలో రెండేళ్లు విధులు నిర్వహించాను. అది చాలా అద్భుతమైన అనుభవం. నాతో పనిచేసిన వారందికీ ధన్యవాదాలు" అంటూ టిమ్ సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సాబిస్.. టిమ్‌ను సంస్థలోకి స్వాగతించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్స్ట్-టు- వీడియో జనరేటర్‌ను మోడల్ సోరాను తీసుకురావడంలో టిమ్ బ్రూక్స్ కీలకంగా వ్యవహరించారు. వీడియో మోడల్స్‌ను తీసుకొచ్చే బృందానికి ఆయన నాయకత్వం వహించారు. 2023 ఫిబ్రవరిలోనే సోరా అందుబాటులోకి వచ్చింది. యూజర్ ఇచ్చిన ప్రాంప్ట్ ఆధారంగా హై డీటెయిల్స్ కలిగిన 60 సెకన్ల వీడియోను సోరా క్రియేట్ చేయగలదు. అయితే దీని వినియోగంలో అనేక సాంకేతికత సమస్యలు ఎదురయ్యాయి. ఒక్క నిమిషం వీడియోను రూపొందించడానికి ఏకంగా 10 నిమిషాలు సమయం పట్టేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కంపెనీ చర్యలు చేపడుతున్న సమయంలో టిమ్ బ్రూక్స్ నిష్క్రమించడం గమనార్హం.

## ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం

మెటా ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్యల కారణంగా భారత్‌లో చాలా మంది వినియోగదారులు ఇన్‌స్టా సేవల్లో సమస్యలు ఎదుర్కొన్నారు. మంగళవారం ఉదయం 11:15 గంటల సమయంలో లాగిన్, సర్వర్ కనెక్షన్ వంటి సమస్యలు తలెత్తాయి. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. 64 శాతం కంటే ఎక్కువ మంది యూజర్లు యాప్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్యలు ఎదుర్కోగా.. 24 శాతం మంది సర్వర్ కనెక్షన్ ప్రాబ్లమ్‌ను నివేదించారు. తమకు కలిగిన అంతరాయాన్ని పలువురు యూజర్లు ఎక్స్ ద్వారా పంచుకున్నారు. కొందరికి స్క్రీన్‌పై 'సమ్ థింగ్ వెంట్ రాంగ్' వంటి మెసేజ్‌లు దర్శనమిచ్చాయి. దీంతో యూజర్లు అయోమయానికి గురయ్యారు.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ లక్ష్యం

## అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో బస్సుల సౌకర్యం - ఈడి వినోద్ కుమార్, ఆర్ఎం ఖుస్రో షా ఖాన్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 (నినాదం న్యూస్):** హిందువులకు అతి పెద్ద పండుగలైన సద్దుల బతుకమ్మ, దసరా పండుగ వేడు కలకు హైదరాబాదు నగరం నుండి తమ సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా తెలంగాణ ఆర్టీసీ సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఈడి వినోద్ కుమార్, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుస్రో షా ఖాన్‌లు తెలిపారు. నినాదం రిపోర్టర్‌తో వారు మాట్లా డుతూ దసరా వేడుకలకు హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్రం లోని పలు జిల్లాలు, ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు కావల సిన సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ రీజియన్ నుండి సుమా రుగా 600 ప్రత్యేక బస్సులను రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆయా రూట్లలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు టికెట్టు కౌంటర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబా దులోని జెబిఎస్ నుండి కరీంనగర్, నిజామాబాద్, నిర్మల్ సెక్టార్లకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు, ఉప్పల్ చౌరస్తా నుండి వరంగల్ తొర్రూర్ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. గచ్చిబౌలి, కెపిహెచ్బి, మియాపూర్, లింగంపల్లి, ఎస్సార్ నగర్, జీడిమెట్ల, ఉప్పల్ నుండి రాష్ట్రం లోని వివిధ జిల్లాలు, ప్రాంతాలకు ఆయా రూట్లలలో ప్రయా ణించే ప్రయాణికుల కోసం బస్సులు సిద్ధంగా ఉంటాయన్నారు. ప్రతి కౌంటర్ వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ఎండ, వానల నుండి రక్షించుకొనుటకు టెంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు, దాహార్తి తీర్చును కొనుటకు మంచినీటి సౌకర్యం, టికెట్ తీసుకునే సమయంలో క్యూ లైన్లోని ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా వాలంటీర్లను, సెక్యూరిటీని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ నుండి జూబ్లీ బస్ స్టేషన్ వరకు ప్రయాణికుల కోసం పది ప్రత్యేక లోకల్ బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ప్రత్యేక బస్సుల నిర్వహ ణను ఆయా ప్రాంతాల్లోని డిపో మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పర్యవేక్షిస్తారని అందుకుగాను సమీపంలోని ఆయా పోలీస్ స్టేషన్లో పోలీసుల సహకారం, జిహెచ్ఎంసి సిబ్బంది సహకారం తీసుకుంటున్నట్లు వాపోయారు. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా బస్సులలో ఎక్కించుకోవడానికి ఆర్టీసీ సిబ్బందితోపాటు, జిహెచ్ఎంసి సిబ్బంది సహకారం తీసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. అక్టో బర్ 9 బుధవారం నుండి అక్టోబర్ 11 శుక్రవారం వరకు ప్రయాణికులందరూ హైదరాబాదు నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి కావలసిన సంఖ్యలో బస్సులు ఆయా కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచుతున్నామన్నారు. ప్రయాణికుల కోసం ఆర్టీసీ సంస్థ ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా వారు కోరారు. ప్రయాణ సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఉండే విధంగా మంచి కండిషన్లో ఉండే ఎక్స్ప్రెస్ బస్సులను మాత్రమే దూరప్రాంతాలకు పంపిస్తున్నట్లు ఈడి, ఆర్ఎంలు వివరించారు. దసరా ప్రత్యేక బస్సుల కేంద్రాలను కెపిహెచ్బి, లింగంపల్లి కేంద్రాల వద్ద డిప్యూటీ ఆర్ ఎం కవిత పర్యవేక్షిస్తారు అన్నారు. జేబీఎస్‌లో డిప్యూటీ ఆర్ఎం చౌహాన్ పర్యవేక్షిస్తారని, ఉప్పల్ చౌరస్తా వద్ద సికింద్రాబాద్ డిప్యూటీఆర్ఎం భూమిరెడ్డి పర్యవేక్షించునట్లు వారికి ఆర్టీసీ సిబ్బంది, వాలంటరీలు, సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక పోలీసులు సహకార అందిస్తారన్నారు. హైదరాబాదులోని అన్ని కేంద్రాల నుంచి ఆర్టీసీ బస్సులు ప్రారంభం కావడం, ప్రయాణికులను వాటిలో ఎక్కించుకొని సకాలంలో చేర్చుటకు చేపట్టిన ఏర్పా ట్లను సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ పూర్తిస్థా యిలో పర్యవేక్షిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం, ఆర్టీసీ సంస్థ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో చేపట్టిన బతుకమ్మ, దసరా వేడుకలకు వారి వారి సొంతుళ్ళకు వెళ్లే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా ఆర్టీసీ ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఎప్పుడు వస్తున్నాయి, ఎక్కడ ఉన్నా యని వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు వివరిస్తారని తెలిపారు. దసరా పండుగ అనంతరం వారి సొంత ఊర్ల నుండి హైదరాబాదు చేరుకొనుటకు కావలసిన విధంగా ఆయా జిల్లాల నుండి ప్రత్యేక బస్సులను హైదరాబాద్ కు నడిపిస్తామని ఈ సందర్భంగా వారు వివరించారు.

## సింగూరు ప్రాజెక్టుకు తగ్గిన వరద.. ప్రాజెక్టు గేట్లు మూసివేత



**పుల్కల్:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టుకు వరద తగ్గుముఖం పట్టింది. వరద తగ్గడంతో ప్రాజెక్టు అధికారులు క్రస్ట్ గేట్లను మూసివేశారు. మంగళవారం విద్యుదుత్పత్తి కోసం జెన్‌కోకు 2810 క్యూసెక్కులను నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 29.768 టీఎంసీలు నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అడ్డా దారిలో అక్రమంగా రేషన్ బియ్యం సరఫరా


## జిల్లాలో జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా



**ఆసిఫాబాద్ అక్టోబర్ 08(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న రేషన్ బియ్యం జిల్లాలో పక్కదారి పడుతున్నది . ఆసిఫాబాద్ మండలం బూరుగుడా గ్రామంకు చెందిన ఓ వ్యాపారి తన అనుచరుల ద్వారా మండలంలోని గ్రామాలనుండి రేషన్ బియ్యం తక్కువ ధరకే సేకరించి, సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్ర కు ప్రతి నిత్యం సరఫరా చేస్తున్నాడు. అదేవిదంగా రెబ్బేన, వాంకిడి మండల కేంద్రల లోని ఓ వ్యాపారులు తమ ఇంట్లో, గోదాములలో పెద్ద మొత్తంలో బియ్యం నిల్వ చేసి సంచులు మార్చి పక్కన ఉన్న మహారాష్ట్ర రాష్ట్రానికి సరఫరా చేస్తున్నారు. ఉచితంగా ఇచ్చిన బియ్యాన్ని తక్కువ ధరకు ప్రజల నుండి సేకరించి మహారాష్ట్రలో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు. ఇంతపెద్ద మొత్తంలో అక్రమ వ్యాపారం జరుగుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం ఎలాంటి తనిఖీలు చేయకుండా మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. పెద్ద మొత్తంలో పక్క రాష్ట్రానికి దర్జాగా అంతర్రాష్ట్ర చెక్పోస్ట ద్వారా అక్రమ బియ్యం సరఫరా జరుగుతున్న పోలీసు అధికారులు, చెక్ పోస్ట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద మొత్తంలో ఈ విధంగా అక్రమ బియ్యం దందా నడుస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఈ అక్రమ రేషన్ దందా చేస్తున్న వారు సంబంధిత అధికారులకు తెలిసిన వారి పై ఎటువంటి చర్యలు తీసుకొనడం లేదు. జిల్లా లో రేషన్ బియ్యం అక్రమ దందా చేస్తున్న వారిపై కేసులు నమోదైన తిరిగి అదే దందా ను కొనసాగిస్తున్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడం వలన అక్రమ వ్యాపారులు, రేషన్ బియ్యన్ని సులభంగానే పక్కన ఉన్న మహారాష్ట్ర కు తరలిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి అధికారుల అండదండలు లభించడం తో వలన భారీ స్థాయి లో అక్రమ దందా ను నడుపుతున్నారు. జిల్లా లో అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న వారు అధికారులకు తెలిసిన, అధికారుల కనుసన్నులలోనే ఈ తతంగామంతా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. జిల్లా లోని ఆసిఫాబాద్, రెబ్బేన, వాంకిడి, కౌటాల, బెజ్జుర్, దహెగాం, చింతలమనేపల్లి, సరిహద్దు గ్రామాల నుండి లారీలు, ఐచర్ వ్యాన్లు, బొలెరో వాహనాల ద్వారా అధికా రుల కళ్ళ ముందు నుండే మహారాష్ట్ర కు తరలిస్తున్నారు, రెవిన్యూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు జిల్లాలో అక్రమ రేషన్ బియ్యన్ని పట్టుకున్నసందర్భాలు చాలా తక్కువగానే ఉన్నాయి. పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు అప్పుడప్పుడు ఆయా ప్రాంతాలలో కొందరిని పట్టుకొని కేసులు నమోదు చేసిన, తిరిగి మళ్ళీ అదే దందాలను కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం వెరసి అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లక్షల్లో జరుగుతున్న అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పంచాయతీలకు కాస్త ఊరట

- రూ.162.13 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐలు,
- సీసీ చార్జీలు, స్వచ్ఛదనం - పచ్చదనానికి నిధుల కేటాయింపు




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 08 (నినాదం):** నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పంచాయతీలకు ప్రభుత్వం కాస్త ఊరట కలిగించింది. స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ. 162.13 ఇటీవల విడుదల చేసింది. వీటిని పంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలకు, ట్రాక్టర్ల ఈ అమ్మాయి ఓవర్డ్యూలు, సీసీ చార్జీలు స్వచ్ఛతనం పచ్చదనం కోసం ఖర్చు చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని 2,356 పంచాయతీల్లో రూ.7, 74,32,859 లు ట్రాక్టర్ల ఈఎంఐ ఓవర్ డ్యూయల్ చెల్లించనున్నారు. అలాగే స్వచ్ఛతనం పచ్చదనం కింద 3000 లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 50వేల చొప్పున రూ. 57,1 3,50,000 లు, 3 వేల నుంచి 8 వేల జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 75 వేల చొప్పున రూ. 94125000 లు, 8000 పైగా జనాభా ఉన్న పంచాయతీలకు రూ. లక్ష చొప్పున రూ. 86,74, 141లు కేటాయించారు. అలాగే పంచాయతీలో పనిచేసే మల్టిపుల్ సిబ్బంది 53,185 మందికి రూ. 53,54,00000లు వేతనాల కింద ఇవ్వనున్నారు. సీసీ ఛార్జీలు రూ. 33,43,18,000 కేటాయించారు. తాజాగా విడుదల చేసిన నిధులతో పంచాయతీల్లో కార్యదర్శులకు కాస్త ఉపశమనం లభించింది.

# రజనీకాంత్ సూచనతో... వేట్టయాన్... కథలో మార్పు



రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందనిపించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపో యాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకు డిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ గుర్తుచేసుకున్నారు. తమిళనాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇది రజనీకాంత్‌కు 170వ చిత్రం. ఆయన ఇందులో రిటైర్డ్ పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా, రితికా సింగ్, మంజు వారియర్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానుంది.



# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

## దసరాకు కాదు... దీపవాళికి అంటూ తమన్ పోస్ట్



రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్స్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.


# శరవేగంగా పుష్ప-2 షూటింగ్



మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్ప్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్‌లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పామును రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.

# అసలు కథంతా పార్ట్-2లోనే ఉంది

## దేవర దర్శకుడు కొరటాల శివ వెల్లడి



కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా 'దేవర'ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి విజయాన్ని అందుకొని ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ నింపింది. దీనికి కొనసాగింపుగా పార్ట్ 2 రానుందని దర్శకుడు గతంలోనే ప్రకటించారు. తాజాగా కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర 2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దీంతో అభిమానుల అంచనాలు రెట్టింపయ్యాయి. 'పార్ట్ 2లో జాన్వీ పాత్ర అసాధారణంగా ఉంటుంది. ఆశ్చర్యపోతారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. సినిమా చూసే ప్రేక్షకులు సీట్ ఎడ్జికి వస్తారు. ఒక దర్శకుడిగా నేను పార్ట్ 2 విషయంలోనూ ఎంతో నమ్మకంగా, ఆసక్తిగా ఉన్నాను. కథలో అసలు మలుపు పార్ట్ 2లోనే ఉంది. ప్రతీ పాత్ర హైలో ఉంటుంది. ఎన్టీఆర్ అభి మానులందరికీ ఒక్కటే చెబుతున్నా.. పార్ట్1లో మీరు చూసింది 10 శాతమే.. రెండో భాగంలో 100శాతం చూస్తారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుంది. కొన్ని సన్నివేశాలు మీరు జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయి. ఈ విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. తారక్ నటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అతడు తన పాత్రకు జీవం పోస్తాడు' అని కొరటాల శివ 'దేవర 2' విషయంలో ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కూడా 'దేవర 2' గురించి మాట్లాడిన సంగతి తెలిసిందే. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్ 2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేసినట్లు చెప్పారు. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. మెరుగులు దిద్దాలన్నారు. కొరటాల శివ 'దేవర' కోసం ఎంతో కష్టపడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' ఇప్పటివరకు రూ.466 కోట్లు వసూలు చేసింది. త్వరలో రూ.500కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741